



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం
బాపట్ల
బుధవారం | 21 మే 2025

# కార్యకర్తల కృషి ఫలితమే ఘన విజయం

## 27, 28, 29 తేదీల్లో కడప మహానాడును విజయవంతం చేద్దాం

## గిద్దలూరు మినీ మహానాడులో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: కార్యకర్తే టీడీపీకి అధినేత అని, బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండే పార్టీ అని తెలుగుదేశం అని, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం పట్టణంలోని విట్టా సుబ్బరత్నం కళ్యాణ మండపంలో మినీ మహానాడు నిర్వహించారు. మొదటగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి స్వర్గీయ నందమూరి తారకరామారావు చిత్రపటానికి నివాళు లర్పించి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. బడుగు బలహీన వర్గాల అండతో పుట్టినదే తెలుగుదేశం పార్టీ అన్నారు. అధికారంలో ఉన్న లేకపోయినా కార్యకర్తలకు సీఎం చంద్రబాబు నాయుడు ఎల్లప్పుడూ అండగా ఉన్నారని, గతంలో పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి ప్రమాద భీమా ద్వారా రూ. 2 లక్షలు అందిస్తే, ప్రస్తుతం రూ. 5 లక్షలకు పెంచడం జరిగిందన్నారు. ఇటీవల నియోజకవర్గలో రోడ్డు ప్రమాదంలో మరణించిన కార్యకర్తల కుటుంబాలకు కూడా ఒక్కొక్కరికి రూ. 5 లక్షలు పరిహారం అందించడం జరిగిందన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు రాజ్యాధికారం ఇచ్చిన ఘనత స్వర్గీయ ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత రాష్ట్రానికి పెద్ద దిక్కులా సీఎం చంద్రబాబు 2014లో నిలబడ్డారని రాష్ట్రం అభివృద్ధి చెందుతున్న తరుణంలో ప్రస్తుత మాజీ సీఎం జగన్

మిగతా 3లో

## మంత్రి అచ్చెన్నాయుడును కలిసిన షేక్ రియాజ్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును మంగళవారం ఆంధ్రప్రదేశ్ లైవ్ స్టాక్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ కార్పొరేషన్ చైర్మన్, ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. అమరావతిలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. షేక్ రియాజ్ వెంట సెంట్రల్ ఆంధ్ర జోన్ కన్వీనర్ ఆలా అనిల్‌కుమార్ ఉన్నారు.



# అదరని బెదరని గుండె కార్యకర్తల సొంతం

ఎన్టీఆర్ సంక్షేమం, చంద్రబాబు అభివృద్ధికి దిక్సూచిలు

దేశానికి సుపరిచితులు సీఎం చంద్రబాబు ప్రఖ్యాతలు

కరుడు కట్టిన ఆర్థిక ఉగ్రవాది వైయస్ జగన్

వైసీపీ పాలనలో 200 మందిపై అక్రమ కేసులు

ఫామ్7 అక్రమార్కులను వదిలేది లేదు

అభివృద్ధిలో పర్చూరు అగ్రగామిగా నిలుస్తుంది

హ్యాట్రిక్ విజయం అందించిన మీకు కృతజ్ఞతలు

పర్చూరు మహానాడు సంబురంలో ఎమ్మెల్యే ఏలూరి



పర్చూరు, మేజర్‌న న్యూస్: సమున్నత ఆశయంతో స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని ఆ లక్ష్యాన్ని నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆహర్నిశలు ఆశయంతో ముందుకు సాగుతున్నారని, మహానాడు అంటే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఒక పండుగని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. మంగళవారం పర్చూరు నియోజకవర్గ మహానాడు ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో అంగరంగ వైభవంగా జరిగింది. తొలుత ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలోని స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం అభివృద్ధి తెలుగుదేశం పార్టీ లక్ష్యం అన్నారు. సమాజానికి ఎన్టీఆర్ సంక్షేమాన్ని అందిస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు అభివృద్ధికి రూపం ఇచ్చారని ఎన్టీఆర్ చంద్రబాబు అభివృద్ధికి సంక్షేమానికి దిక్సూచిలు అన్నారు. ఎన్టీఆర్ వారసత్వం ఆయన దీవెనలతో మంత్రి లోకేష్ కార్యకర్తల సంక్షేమానికి సంక్షేమ నిధి ఏర్పాటు చేసి వారి బాగోగులు చూస్తున్నారని పేర్కొన్నారు. చంద్రబాబు అంటే ఒక బ్రాండ్

మిగతా 3లో



# ఆంధ్రకేసరి జీవితం ఆదర్శం

## ప్రకాశం పంతులు 68వ వర్ధంతిలో కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ఎమ్మెల్యేలు దామచర్ల, బీఎన్

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. ఆంధ్రకేసరి స్వర్గీయ టంగుటూరి ప్రకాశం పంతులు 68వ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం ఒంగోలు కలెక్టర్ కార్యాలయం ఆవరణలోని ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఒంగోలు, సంతనూతలపాడు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు, బి.ఎన్.విజయకుమార్, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలక్రిష్ణ, టంగుటూరి ప్రకాశం పంతులు మునిమనుమడు టంగుటూరి సంతోష్‌కుమార్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా టంగుటూరి ప్రకాశం పంతులు మునిమనుమడు టంగుటూరి సంతోష్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తమీమ్ అన్సారియా విలేకరులతో మాట్లాడుతూ దేశస్వాతంత్ర్య పోరాటంలోనూ, దేశాభివృద్ధిలో టంగుటూరి ప్రకాశం పంతులు పాత్ర

మిగతా 3లో

# పంట కాలువల మరమ్మతులు నాణ్యతగా ఉండాలి

## జిల్లాలో పనులను తనిఖీ చేసిన కలెక్టర్, ఎమ్మెల్యే నరేంద్రవర్మ

సూర్యప్రతినిధి, బాపట్ల

నీటిపారుదల శాఖ, డ్రైనేజీ శాఖల పరిధిలో పనులను జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి మంగళవారం తనిఖీ చేశారు. బాపట్ల జిల్లాలో నీటిపారుదల శాఖ, డ్రైనేజి శాఖలు నిర్వహించే మరమ్మతులను కలెక్టర్ జె.వెంకట మురళి, ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పరిశీలించారు. నిర్వహణ పనులు ఇంత అధ్వానంగా ఉంటే నీరు ఎలా ప్రవహిస్తాయని అధికారులను ప్రశ్నించారు. జిల్లెలమూడి గ్రామంలోని నల్లమడ వాగులో కోతకు గురైన కరకట్ట ప్రాంతాన్ని వారు సందర్శించారు. నల్లమడ వాగులో పేరుకుపోయిన మట్టిని తొలగిం చాలని, వాగు విస్తీర్ణం పెంచాలని సూచించారు. నల్లమడ వాగు



విస్తీర్ణతకు కావలసిన భూమి కోసం ప్రతిపాదనలు తయారు చేయాలని బాపట్ల, రెవెన్యూ డివిజన్ అధికారిని ఆదేశించారు. బాపట్ల జిల్లాకు నీటి సరఫరా చేసే పిటి ఛానల్‌ను తనిఖీ చేశారు. ఛానల్ నుండి నీటి సరఫరా నిలువుదల చేయడం వలన ఛానల్లోని ఇసుక మెటలను తొలగించాలని తెలిపారు. బాపట్లకు చెందిన సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌లోని పూడికలను తొలగించి, ట్యాంక్‌విస్తీర్ణాన్ని పెంచి, నీటి నిల్వ సామర్థ్యాన్ని

మిగతా 3లో

# 23న ప్రకాశం జిల్లా మహానాడు

ఒంగోలులో బృందావన్ ఫంక్షన్ హాలులో ఏర్పాటు

జిల్లా మహానాడు సభను క్యాడర్ విజయవంతం చేయాలి

టిడిపి జిల్లా అధ్యక్షులు, పర్యాటక సంస్థ చైర్మన్ నూకసాని బాలాజీ పిలుపు

ఒంగోలు, మేజర్‌న్యూస్: జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రకాశం జిల్లా మహానాడు కార్యక్రమాన్ని ఈనెల 23న శుక్రవారం సాయంత్రం 3 గంటలకు ఒంగోలులోని బృందవనం ఫంక్షన్ హాల్‌లో నిర్వహించడం జరుగుతోందని ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా నూకసాని బాలాజీ మాట్లాడుతూ మే 28న నందమూరి తారక రామారావు

మిగతా 3లో



సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# కూటమి ప్రభుత్వంతో చేనేత కుటుంబాలకు లబ్ధి: దివి రాంబాబు



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: చేనేత కుటుంబాలు ఆర్థికంగా బలపడే విధంగా కూటమి ప్రభుత్వం రూపకల్పన చేస్తుందని జిల్లా మాజీ ఆప్కో డైరెక్టర్, ఆరుంబాక చేనేత సొసైటీ అధ్యక్షులు దివి రాంబాబు అన్నారు. శనివారం చెరుకుపల్లి లోని దివి రాంబాబు షాపులో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వైసిపి పాలనలో చేనేత కుటుంబాల జీవితాలను సర్వనాశనం చేసి, ఈరోజు వైసిపి నాయకులు ప్రేమ చూపిస్తుంటే దెయ్యాలు వేదాలు పలికినట్టు ఉన్నాయని ఆయన అన్నారు. చేనేత కుటుంబాలను కూటమి ప్రభుత్వం మోసం చేస్తుంది అని వైసిపి నాయకులు చేసిన ప్రకటనలను మేము పూర్తిగా ఖండిస్తున్నాం! ఐదు సంవత్సరాలు గుర్తుకురాని చేనేత కుటుంబాలు ఈరోజు గుర్తుకు వచ్చాయా?సహకార సంఘాలకు ఇస్తున్న పావలా వడ్డీ, 20% రిబేట్, యారన్ సబ్సిడీ, త్రిఫ్టు ఫండు, హెల్త్ స్కీమ్ వంటి పథకాలను రద్దుచేసి సహకార సంఘాన్ని నిర్వీర్యం చేసి ఈరోజు చేనేత గురించి మాట్లాడుతూ చాలా విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. అధికారంలోకి వచ్చిన పది నెలలలోనే రాష్ట్ర చేనేత మంత్రివర్యులు రాష్ట్రంలో ఉన్న చేనేత ప్రతినిధులతో మీటింగ్ పెట్టి సమస్యలు తెలుసుకొని, చేనేత రంగానికి ఏమి చేయాలో చేనేత ప్రతినిధులను అడిగి తెలుసుకున్న ఘనత కూటమి ప్రభుత్వానిది అని ఆయన తెలిపారు. అలాగే ఇటీవల జరిగిన చేనేత సమావేశంలో చేనేత సమస్యలపై సంబంధిత మంత్రివర్యులకు ఒక నివేదిక ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సాయి రాజేంద్ర సొసైటీ అధ్యక్షులు దివి శ్రీనివాసరావు, ఓంకార్ సొసైటీ అధ్యక్షులు ఒరుగంటి శివ నాగేంద్రం, కందుల వెంకటేశ్వరరావు, గొర్రె రమేష్, మాచర్ల శీను, పంచుమర్తి వీర రాఘవయ్య, శ్రీను, రంగయ్య గుర్రం దేవల రావు, మమ్ములేటి లక్ష్మీనారాయణ, కోటేశ్వరరావు, మండూరు చిరంజీవి, మాచర్ల గోపి, దామర్ల శ్రీనివాసరావు, కందుల రవి తదితరులు పాల్గొన్నారు.



## సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం

నగరం, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన నగరం-శ్రీగిరిపురంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం నిర్వహించారు. వందలాది మంది దంపతులు ఈ వ్రతంలో పాల్గొన్నారు. అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ తూనుగుంట్ల సురేష్‌కుమార్, ప్రధాన అర్చకులు శ్రీనివాసాచారి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీయు వాహనాల రద్దు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: గత ప్రభుత్వం రేషన్ డీలర్ల ఆత్మ గౌరవాన్ని దెబ్బ కొట్టి, కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వృధాగా విచించి ఏర్పాటు చేసిన ఎండియు వాహనాల విధానాన్ని రద్దు చేస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని చెరుకుపల్లి మండల రేషన్ డీలర్స్ అధ్యక్షులు నాగుల పున్నారావు అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ మరలా రేషన్ డీలర్లకు ఊపిరి పోసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ లకు ఆంధ్ర ప్రదేశ్ రేషన్ డీలర్స్ సంక్షేమ వేదిక అధ్యక్షులు ముత్యాల శేషగిరిరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ శివప్రసాద్, ప్రధాన కార్యదర్శి త్రిపురం రవిచంద్ర రెడ్డి లకు డీలర్స్ అందరి తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నాం. మా డీలర్స్ పై నమ్మకం ఉంచి కూటమి ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసు కుంటూ ప్రభుత్వానికి మన డీలర్ వ్యవస్థకు మంచి పేరు తేవాలని డీలర్‌ను కోరారు.

## సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉండాలి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న సచివాలయ సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా అన్నారు. మంగళవారం మండలంలోని పి.రాళ్ళపల్లి సచివాలయాన్ని ఆయన సందర్శించారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు అందుతున్న సేవల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యల కోసం ప్రతిరోజు ఎన్ని అర్జీలు వస్తున్నాయని ఎన్ని అర్జీలు పరిష్కరించారని అడిగి తెలుసుకున్నారు. సచివాలయానికి వచ్చే అర్జీలను సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. సమయపాలన పాటించని సిబ్బందిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## టీడీపీ నూతన అధ్యక్షుడు వెంకటేశ్వరరెడ్డికి సన్మానం



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల టిడిపి నూతన అధ్యక్షులుగా నియమితులైన మేడగం వెంకటేశ్వర రెడ్డిని తాళ్లూరు ఎంపీపీ ఛాంబర్‌లో ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి, మానం రమేష్ బాబు, శాగం కొండా రెడ్డి, ఐ.శ్రీనివాసరెడ్డి రాచకొండ వెంకట్రావు, వేణు బాబు, జనసేన నేత మారిశెట్టి హనుమంతు రావు శుభాకాంక్షలు తెలిపి బొకే అందజేసి సన్మానం చేశారు.

## టంగుటూరి ప్రకాశం పంతులు వర్ధంతి



అద్దంకి, మేజర్‌న్యూస్: ప్రకాశం మిత్ర మండలి ఆధ్వర్యంలో ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 68 వర్ధంతి కార్యక్రమాన్ని అద్దంకి పట్టణంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. బంగ్లా రోడ్ లోని టంగుటూరి పంతులు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రకాశం పంతులు ముని మనవరాలు సుభాషిణి పంతులు విగ్రహా నికి పూలదండ వేసి వారి నిస్వార్ధ దేశభక్తిని త్యాగనిరతిని ధైర్య సాహసాలను గుర్తు చేసుకు న్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం మిత్ర మండలి కార్యదర్శి షేక్ మహమ్మద్ రఫీ, కోశా ధికారి ఊటుకూరు రామకోటేశ్వరావు, సృజన అధ్యక్షులు గాడేపల్లి దివాకర్ దత్, రోటరీ పూర్వ అసిస్టెంట్ గవర్నర్ వీరవల్లి సుబ్బారావు( రుద్రయ్య), అధ్యక్షులు చప్పిడి వీరయ్య, కార్య దర్శి చుండూరి మురళి సుధాకర్, కోశాధికారి మలాది శ్రీనివాసరావు, జాషువా కళా పీఠం అధ్యక్షులు పి సిహెచ్ కోటయ్య, జానపద కళాపీఠం అధ్యక్షులు ఉబ్బా దేవపాలన, పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, మన్నం త్రిమూర్తులు, మస్తాన్ మాస్టారు, నిమ్మరాజు నాగేశ్వరరావు, పాలపర్తి జ్యోతిష్మతి, ధర్మవరపు శ్రావణ్ కుమార్, సంకా సుబ్రహ్మణ్యం( బాబు), తమ్మన శ్రీనివాసరావు, ప్రముఖ చిత్రకారుడు బాలు, అలహరి హరి బాబు మరియు అద్దంకిలోని సాంస్కృతిక మరియు కళా రంగాల సభ్యులు, ప్రముఖులందరూ హాజరై వారికి నివాళులర్పించడం జరిగింది.

## సోలార్‌తో 300 యూనిట్లు ఉచిత విద్యుత్



నగరం, మేజర్‌న్యూస్: ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం ద్వారా ఇళ్ళకు సోలార్ రూఫ్ ప్యానెల్స్ ఏర్పాటు చేసికోవటం వలన 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యం పొందవచ్చని ఎంపిడిఓ బి. శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, విఓఏలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని గృహ యజమానులు ఈ పథకం ద్వారా విద్యుత్ బిల్లులు తగ్గించుకుని లాభం పొందాలన్నారు. 3కెవి సోలార్ యూనిట్ ఖరీదు రూ.2.10 లక్షలుండగా, సబ్సిడీ రూ.78 వేలుండని, లబ్దిదారుడు తన వాటా క్రింద రూ.20 వేలు, బ్యాంకు రుణం రూ.1.12లు పొందవచ్చన్నారు. ప్రధానంగా డ్వాక్రా మహిళలకు ఆయా బ్యాంకులు రుణాల రూపంలో అందజేస్తారన్నారు. మండలంలోని అందరు ఓసీ, బీసీ వర్గాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసికోవాలని కోరారు. ఆసక్తిగలవారు విద్యుత్ బిల్లు, ఇంటిపన్ను రశీదు, ఆధార్‌కార్డు, బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్ తీసుకుని సచివాలయంలోగాని, ఇంటర్నెట్ సెంటర్లోగాని ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, విఓఏలు తదితరులు పాల్గొన్నారు.

## 26న మండల సర్వసభ్య సమావేశం



వెలిగండ్ల, మేజర్ న్యూస్: ఈ నెల 26వ తేదీ సోమవారం మండల పరిషత్ కార్యాలయం సమావేశపు హాలు నందు మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు వై.భారతి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా మంగళవారం తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశానికి జెడ్పి టిసి, ఎంపీటీసీలు, సర్పంచులు కోఆప్షన్ సభ్యులు హాజరవుతారన్నారు. సమావేశానికి వచ్చే సిబ్బంది మండల స్థాయి అధికారులు శాఖల వారీగా పూర్తి సమాచారంతో హాజరు కావాలన్నారు. గైర్హాజరైన అధికారులపై శాఖపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు.



## కిషోర బాలికలకు అవగాహన సదస్సు

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని చెన్నారెడ్డిపల్లి గ్రామంలో కిషోరి వికాసం 2.0 కార్యక్రమం ఐసిడిఎస్ సూపర్ వైజర్ కృష్ణవేణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ కృష్ణవేణి మాట్లాడుతూ కిశోరి వికాసం కార్యక్రమం అనేది బాలికల అభివృద్ధి కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూపొందించిన ఒక ప్రత్యేక కార్యక్రమం. దీని ద్వారా బాలికలకు విద్య, నైపుణ్యం, ఎదుగుదల, పోటీతత్వం, వ్యక్తిగత పరిశుభ్రత వంటి అంశాల గురించి అవగాహన కల్పించటం జరుగుతుందన్నారు. బాలికలకు విద్య, న్యూట్రిషన్, ఆరోగ్యం, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, యోగా, ఫిట్ నెస్ తదితర అంశాలపై శిక్షణ ఇవ్వటం జరిగిందని బాలికలకు బాల్య వివాహాలు, అత్యాచారాలు, పోక్సో చట్టం, ఆత్మరక్షణ, వృత్తి విద్య వంటి అంశాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రీకాంత్, మహిళ పోలీస్ మౌనిక, ఏఎన్ఎం నాగ స్రవంతి అంగన్వాడీ టీచర్స్, బాలికలు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్స్ రద్దు చేసి కనీస వేతనం అమలు చేయాలి




కనిగిరి, మేజర్‌న్యూస్: కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం కనిగిరి పట్టణంలో వివిధ రంగాల కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టి ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు పి.సి.కేశవరావు మాట్లాడుతూ లేబర్ కోడ్స్ రద్దు చేయడంతో పాటు కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారంలో తొలగించిన 4వేల మంది కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరారు. పని గంటలు పెంచకుండా పని భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శేషయ్య, లక్ష్మయ్య, రమణమ్మ, వెంకటేశ్వర్లు, యు.పిచ్చయ్య, ఎస్కే వలి, నెహమత్, ప్రసన్న, నరేంద్ర, శాంతకుమారి, రహిమాన్, వెంకటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## 23న ప్రకాశం జిల్లా మహానాడు

**మొదటి పేజీ తరువాయి** జయంతి సందర్భంగా ముందస్తుగా ప్రకాశం జిల్లాలో జిల్లా మహానాడు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్చార్జి మంత్రి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిలు ముఖ్యఅతిథిగా పాల్గొంటారని, అలాగే ఒంగోలు పార్లమెంట్ సభ్యులు, మంత్రి, ప్రకాశం జిల్లా నియోజవర్గాల ఎమ్మెల్యేలు, ఇన్చార్జులు, ఎమ్మెల్సీ, నామినేటెడ్ హెూదాలో ఉన్న చైర్మన్లు, డైరెక్టర్లు జిల్లా మహానాడు కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఒంగోలు నగరంలో మే 23 శుక్రవారం జరగనున్న ప్రకాశం జిల్లా మహానాడు సభా కార్యక్రమానికి ప్రకాశం జిల్లా పరిధిలోని రాష్ట్ర మెయిన్ కమిటీ సభ్యులు, రాష్ట్ర అనుబంధ సంఘాల కమిటీ సభ్యులు, జిల్లా పార్టీ మెయిన్ కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాల కమిటీ సభ్యులు, రాష్ట్ర, జిల్లా బీసీ సాధికార సమితి కమిటీ సభ్యులు, అన్ని నియోజకవర్గాల సమన్వయ కమిటీ సభ్యులు, నగర, పట్టణ, మండలాల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, మండల కార్యవర్గ సభ్యులు, క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇన్చార్జులు, బూత్ ఇన్చార్జులు, గ్రామ కమిటీ అధ్యక్ష కార్యవర్గ సభ్యులు, ఎంపీటీసీ లు, మాజీ ఎంపిటిసిలు, మాజీ జెడ్పిటిసిలు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, సర్పంచులు, మాజీ సర్పంచులు, జిల్లా-నియోజకవర్గాలలోని నామినేటెడ్ పదవుల్లో ఉన్న సభ్యులు, వివిధ హెూదాలలో ఉన్న ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ తప్పకుండా హాజరు అయ్యి ప్రకాశం జిల్లా మహానాడు సభను విజయవంతం చేయవలసినదిగా పిలుపునిచ్చారు.



## ఆంధ్రకేసరి జీవితం ఆదర్శం



**మొదటి పేజీ తరువాయి** ఎంతో కీలకమన్నారు. ఆయన ఆశయసాధనకు కృషి చేద్దామన్నారు. ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ మాట్లాడు తూ ధైర్యసాహసాలకు ప్రతీక టంగు టూరి ప్రకాశం పంతులు అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు. సంతనూతలపాడు శాసన సభ్యులు విజయకుమార్ మాట్లాడుతూ న్యాయ వాద వృత్తిలో ఎంతో ఉన్నత స్దానంలో ఉన్నప్పటికీ త్యాగం చేసి దేశ స్వాతంత్ర్యంలో పోరాటం చేసిన మహెూన్నత వ్యక్తి టంగుటూరి ప్రకాశం పంతులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, జిల్లా విద్యా శాఖాధికారి కిరణ్‌కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా వెంకటేశ్వర రావు, సెట్నల్ సీఈఓ శ్రీమన్నారాయణ, ప్రకాశం భవనంలోని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు బోర్డు చైర్మన్‌తో ఎమ్మెల్యే ఏలూరి భేటీ

### మార్క్‌ఫైడ్ ద్వారా నల్లబర్లీ కొనుగోలు చేయండి
### నల్లబర్లీపై ప్రభుత్వానికి నివేదిక అందించిన ఎమ్మెల్యే ఏలూరి
### రైతన్నలకు ప్రభుత్వం అండగా నిలవాలని విజ్ఞప్తి

పర్చూరు, మేజర్‌న్యూస్: టొబాకో బోర్డ్ చైర్మన్ సిహెచ్ యశ్వంత్‌తో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు భేటీ అయ్యారు. నల్లబర్లీ పొగాకును కంపెనీలు కొనుగోలు చేయకపోవడంపై ఇటీవల కాలంలో ప్రభుత్వం దృష్టికి రైతు సమస్యలను తీసుకెళ్లారు. ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు, వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తో భేటీ నిర్వహించి పొగాకు కంపెనీలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. అయినా పొగాకు కంపెనీలు పంట కొనుగోలు చేయకపోవడంతో ఎమ్మెల్యే ఏలూరి పట్టు వదలని విక్రమార్కుడిలా పొగాకు కంపెనీలపై ప్రభుత్వంతో వివిధ మార్గాల ద్వారా ఒత్తిడి తీసుకొస్తున్నారు. పొగాకు సమస్యపై ఎమ్మెల్యే ఏలూరి రూపొందించిన ఒక ప్రత్యేక నివేదికను ప్రభుత్వానికి అందజేశారు. ఇదే అంశంపై మంత్రుల క్యాబినెట్ సమావేశంలో పంటలు కొనుగోలుకు సంబంధించి కీలక



నిర్ణయాలు తీసుకున్నారు. ఇదే సమయంలో ఎమ్మెల్యే ఏలూరి పొగాకు బోర్డు చైర్మన్ తో భేటీ నిర్వహించారు.

మార్క్ ఫైడ్ ద్వారా కొనుగోలు చేయాలి


మార్క్ ఫైడ్ ద్వారా నల్లబర్లీ కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రభుత్వాన్ని కోరారు. క్యాబినెట్ కమిటీ సమావేశంలో పొగాకు కొనుగోలు కు సంబంధించి కంపెనీలకు కొంత సమయం ఇచ్చి చూద్దామని, తర్వాత ఏం చేయాలో నిర్ణయం తీసుకుందామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నట్లు తెలిపారు. రైతులకు న్యాయం చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. పోగాకు రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.

# ఉపాధిలో అవినీతి తోడేళ్లు

### చేసిన పని కన్నా అదనంగా నమోదు
### అందుకు ప్రతిగా కూలీల నుంచి వంద వసూళ్లు
### పథకం అమలు తీరుపై కొరవడిన పర్యవేక్షణ

పామూరు, మేజర్‌న్యూస్: వలసలు నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గాడి తప్పుతుంది. అధికారుల పర్యవేక్షణ లోపంతో పనుల నిర్వహణ అక్రమాలకు దారితీస్తుంది. మండలంలో ఉపాధి హామీ పథకం అవినీతి మయమైంది. అధికార పార్టీ నాయకులతో క్షేత్రస్థాయి సిబ్బంది కుమ్మక్కై అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారు. పనికి వచ్చే వారి వద్ద నుంచి వారానికి వంద వసూలు చేస్తున్నారు. కూలీలు చేసే పని కన్నా ఎక్కువ చూపి వారికి అదనంగా లబ్ధి చేకూరుస్తూ అందులో తాము కొంత మొత్తం మింగేస్తున్నారు. ఇలా ప్రతి వారం లక్షలాది రూపాయలు బొక్కేస్తున్నారు. మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పర్యవేక్షించే అధికారులకు వాటాలు ఇవ్వాలని కూలీలకు చెప్పి వసూలు చేస్తున్నారు. కష్టపడే కూలీలకు వచ్చే అరకొర వేతనంలో కింది స్థాయి నుంచి పైస్థాయి వరకు కమీషన్లు ఇవ్వాలంటూ ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి కూలీల కడుపులు కొడుతున్నారు. ఎవరి స్థాయిలో వారు టార్గెట్లు పెట్టి వారం వారం వేతనాల్లో కమీషన్లు వసూలు చేసుకుంటున్నారు. ఈ తతంగం మండల పరిధిలోని పలు గ్రామాలలో జరుగుతుంది. ఇప్పటికైనా గాడిలో పెట్టాలని పలువురు కోరుతున్నారు.





# కార్యకర్తల కృషి ఫలితమే ఘన విజయం

**మొదటి పేజీ తరువాయి** మోసపూరితమైన హామీలు ఇచ్చి 2019లో అధికారంలోకి వచ్చారన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఇష్టానుసారంగా వ్యవహరించారాని రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి దివాలా తీసేలా చేశారన్నారు. తిరిగి రాష్ట్రాన్ని చంద్రబాబు బాగు చేస్తున్నారని అన్నారు. అన్ని వర్గాల వారిని ఆదుకుంటూ ఇచ్చిన హామీలన్నింటిని నిలబెట్టుకుంటూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. ఈనెల 27, 28, 29 తేదీలలో కడపలో జరిగే మహానాడు కార్యక్రమాన్ని కార్యకర్తలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి కార్యకర్తలు భారీగా తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, జడ్పీటీసీ సభ్యులు, మార్కెట్ యార్డ్, నగర పంచాయతీ, సొసైటీ బ్యాంకు చైర్మన్లు, మాజీ జడ్పీటీసీలు, ఎంపీపీలు, ప్రధాన కార్యదర్శులు, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అదరని బెదరని గుండె కార్యకర్తల సొంతం

**మొదటి పేజీ తరువాయి** ఇమేజ్ అని ప్రధానమంత్రి నరేంద్రమోడీ తర్వాత దేశానికి సుపరిచితం, పేరు ప్రఖ్యాతలు సాధించిన వ్యక్తి చంద్రబాబు అని పేర్కొన్నారు. అదరని బెదరని గుండె మన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సొంతం అన్నారు. కరుడు కట్టిన ఆర్థిక ఉగ్రవాది వైయస్ జగన్ అని మండిపడ్డారు. అన్ని వర్గాల ప్రజలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడి ఐదేళ్లపాటు ఇబ్బందులకు గురి చేశాడని దుయ్యబట్టారు.

వైసీపీ పాలనలో నాతో సహా పర్చూరు నియోజక వర్గంలో 200 మంది కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులు గురిచేసారన్నారు. ఫామ్ 7 అక్రమార్కులని వదిలేది లేదన్నారు. అభివృద్ధిలో పర్చూరు అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. అన్నదాతలకు ఏ సమస్య రాకుండా అండగా నిలుస్తానని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. మీ నమ్మకం విశ్వాసం నిలబెడతానని, తనపై చూపిన అభిమానం మరువలేనిదని, అందుకు నిదర్శనమే హ్యాట్రిక్ విజయం అందించడమని పేర్కొన్నారు. బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు సలగల రాజశేఖర్‌బాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాలకు రాజకీయ అభివృద్ధిని అందించిన పార్టీ అని గుర్తు చేశారు. ఈ సందర్భంగా మహానాడులో కొన్ని తీర్మానాలు చేశారు. ఈ మహానాడులో రాష్ట్ర కార్యదర్శులు దేవతోటి నాగరాజు, పర్చూరు మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజీ వెంకటరావు, మండల పార్టీ అధ్యక్షులు తాటి నాగేశ్వరరావు నల్లపునేని రంగయ్య చౌదరి, నాయుడు హనుమంతరావు, షేక్ శంషుద్దీన్, తిరుమలశెట్టి శ్రీహరి, పోద వీరయ్య, బాపట్ల పార్లమెంటు నాయకులు ఆదినారా యణ, సీతయ్య, జమాలుద్దీన్, బత్తుల శ్రీనివాసరావు, యాద్దనపుడి జడ్పిటిసి లక్ష్మీనారాయణమ్మ, రాష్ట్ర మైనార్టీ నాయకులు షేక్ రజాక్, నక్కల రాఘవ, బేతపూడి సురేష్, ఫరూక్, వేలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.



# పంట కాలువల మరమ్మతులు నాణ్యతగా ఉండాలి

**మొదటి పేజీ తరువాయి** పెంచాలన్నారు. దానికి సంబంధించి ప్రతిపాదన తయారు చేయాలని నీటిపారుదల శాఖ ఎస్ఈకి సూచించారు. బాపట్లకు సమ్మర్ స్టోరేజీ ట్యాంక్ నుండి నీటి సరఫరాను 35 రోజులు నుండి 60 రోజులకు పెంచాలన్నారు. తదుపరి నరసాయపాలెంలోని చెరుకూరు ట్యాంక్ చానల్లోని గుర్రపుటెక్క, తూటుకాడ తొలగింపు పనులను ప్రారంభిం చారు. నర్సాయపాలెం పంచాయితీ ప్రజలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. పంచాయతీలో చెత్త సేకరణ విషయమై వారు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఇంట్లోనే చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసి అందించుటకు గ్రామ సభల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. సేకరించిన చెత్తను సమాధుల్లో పడవేయటకు గల కారణాలపై పంచాయతీ సెక్రెటరీని ఆరా తీశారు. పంచాయతీకి ఎస్‌డబ్ల్యూ పిసి ల్యాండ్ కొరకు జిల్లా రెవెన్యూ అధికారికి ప్రతిపాదన పంపాలని పంచాయతీ సెక్రటరీకి సూచించారు. అనంతరం నల్లమడ వాగు లాకులను పరిశీలించి నీటిపారుల శాఖ ఎస్.ఈ ని అడిగి తెలుసుకున్నారు. పర్యావరణ పరిరక్షణ కు అక్కడ మొక్కలు నాటారు. నీటిపారుదల శాఖ, డ్రైనేజీ శాఖలో మంజూరైన పనులన్నింటినీ ఏకకాలంలో యుద్ధ ప్రాతిపదికన నిర్దేశించిన కాలంలోపు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నీటిపారుదల శాఖ ఎస్.ఈ వెంకటరత్నం, డ్రైనేజీ శాఖ ఈ. ఈ మురళీకృష్ణ, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా, బాపట్ల తహసీల్దార్ సలీమా, నీటిపారుదల శాఖ, డ్రైనేజీ శాఖలకు చెందిన డీఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.



## నేటి తరానికి ఆదర్శం ప్రకాశం పంతులు: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, ఆంధ్ర రాష్ట్ర ప్రధమ ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు వర్ధంతి సందర్భంగా దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి నివాళు లర్పించారు. నిరుపేద కుటుంబంలో పుట్టి రాజకీయాల్లో ప్రముఖ వ్యక్తిగా వెలుగొంది 'ఆంధ్రకేసరి'గా కీర్తిప్రతిష్టలు పొందిన ఆ మహనీయుడు మనందరికి స్ఫూర్తి ప్రదాత అని, మద్రాసులో సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో పాల్గొని బ్రిటీష్ తుపాకికి గుండెను చూపిన ఆయన సాహసం ఎన్నటికీ మరువలేమని డాక్టర్ లక్ష్మి అన్నారు. టంగుటూరి ప్రకాశం పంతులు త్యాగనిరతి నేటి తరానికి ఆదర్శవంతంఅన్నారు. ఆయనకు మరొక్కమారు ఘన నివాళి ఘటిస్తున్నానని డాక్టర్ లక్ష్మి తెలిపారు.

## సీతారాముల కళ్యాణోత్సవంలో సర్పంచ్ బత్తుల



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని రేగులచెలక గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కళ్యాణ మహోత్సవంలో మండల తెలుగు యువత అధ్యక్షుడు, సర్పంచ్ బత్తుల కృష్ణకుమారి, రమణయ్య పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ముందుగా దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేసిన సర్పంచ్ బత్తుల దంపతులు పాల్గొనగా ప్రత్యేకంగా అలంకరించిన పీఠంపై ప్రతిష్టించిన శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవం వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బత్తుల కృష్ణకుమారి, రమణయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

## చీరాల ఉపాధ్యాయుడు భానుచంద్రమూర్తికి రాష్ట్ర అవార్డు



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: చీరాల రూరల్ జీవ వైవిధ్య సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించే చర్యలు తీసుకుంటున్నందుకు గాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవవైవిధ్య మండలి బయోడైవర్సిటీ కన్జర్వర్ అవార్డు ప్రధానానికి ఎంపిక చేసినట్లు బాపట్ల జిల్లా నేషనల్ గ్రీన్ కోర్ కోఆర్డినేటర్ పవని భాను చంద్రమూర్తి తెలిపారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవవైవిధ్య మండలి చైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్, మెంబర్ సెక్రటరీ పి.రామకృష్ణల నుండి వర్తమానం అందినట్లు ఆయన తెలిపారు. అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవ సందర్భంగా ఈ నెల 22న విజయవాడలో తుమ్మలపల్లి కళాక్షేత్రం నందు జరిగే సభలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అడవులు పర్యావరణ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకోనున్నట్లు భాను చంద్ర మూర్తి తెలిపారు. జీవవైవిధ్యంపై కృషి చేస్తున్న, ఎంపిక చేసిన వ్యక్తులకు వ్యక్తిగత విభాగంలో ఈ అవార్డు లభించినట్లు ఆయన తెలిపారు. గత రెండు దశాబ్దాలుగా విద్యార్థులలో పర్యావరణం పట్ల అవగాహన కల్పించే కార్యక్రమాలను చేపట్టడమే కాక వ్యక్తిగతంగా గుడ్డ సంచుల పంపిణీ కార్యక్రమం మొక్కలు నాటే కార్యక్రమం విరివిగా చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్ర జీవవైవిధ్య మండలికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.



# రెండో రోజు కొనసాగిన కలశాభిషేకం



అద్దంకి, మేజర్‌న్యూస్: శింగరకొండ ప్రసన్నాంజనే యస్వామి ఆలయ విమానశిఖర కలశంపై అభిషేకం రెండో రోజు కొనసాగింది. సోమవారం శారదాపీఠం ఉత్తరాధికారి విదుశేఖర భారతీస్వామీజీ మహాకుంభా భిషేకం జరిపిన సంగతి పాఠకులకు విదితమే. గుండ్లకమ్మ నది నుంచి సుమారు రెండు వేలమంది మహిళా భక్తులు కలశాలతో జలాలను తెచ్చి ఆలయం వద్ద ఉంచారు. ఆ జలాలను నేరుగా మహిళలచే అభిషేకం జరిపించేందుకు ఆలయ సహాయ కమిషనర్ ఎం.తిమ్మానాయుడు, ఋత్విక్ లు అంగీకరించారు. ఫలితంగా ఉదయం పది గంటల నుంచి 108 మంది మహిళలచే విమానశిఖర కలశంపై అభిషేకం జరిగింది. ముందుగా సహాయ కమిషనర్ దంపతులచే పంచామృతాభిషేకం జరిపించారు. ఆధ్యాత్మిక సాధకురాలు వేమూరి రమాసుందరి, శిష్య బృందం నేతృత్వం వహించారు. అనంతరం అంతరాలయంలో దాతలు, భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులందరికీ ఉచిత తీర్థ ప్రసాదాలు, దర్శనం కల్పించారు.దాతల ప్రత్యేక పూజల అనంతరం వారిని సహాయ కమిషనర్ తిమ్మా నాయుడు చేతుల మీదుగా శాలువాతో సన్మానించి స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు.

# అక్రమ ఇసుక రవాణా అరికట్టేందుకు చర్యలు: కలెక్టర్



సూర్యా ప్రతినిధి బాపట్ల: అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణాపై అధికారులు ఉక్కుపాదం మోపాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశం మంగళవారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జరిగింది. ఇసుక అక్రమ తవ్వకాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఎన్ఫోర్స్మెంట్ కార్యకలాపాలు మరింత పెరగాలని ఆకస్మిక తనిఖీలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇసుక రేవుల వద్ద అనుమతులు లేకుండా అక్రమ తవ్వకాలు జరిగితే ఉపేక్షించేది లేదన్నారు. ఎట్టి పరిస్థితుల్లో అనుమతులు లేని వాహనాలు నేటి నుంచి బయటకు వెళ్లరాదన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా జూన్ నెల నుంచి ఇసుక తవ్వకాల నిషేధం అమలులోకి వస్తోందన్నారు. నేటి నుంచి వాహనాలు వెళ్లే రహదారులను తొలగించాలని ఆదేశించారు. అక్రమ రవాణాకు పాల్పడే వాహనాలను సీజ్ చేసి, కేసు నమోదు చేయాలన్నారు. ఆ వాహనాలను వెంటనే విడిచిపెట్టకుండా భారీగా జరిమానాలు విధించాలన్నారు. మరోసారి అక్రమ తవ్వకాలు, రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. 2021 నుంచి 2024 సంవత్సరం వరకు ఇసుక అక్రమ తవ్వకాలు జరిగినట్లు ఉపగ్రహ ఛాయాచిత్రాల ద్వారా ప్రభుత్వం గుర్తించిందన్నారు. ఏపీసాక్ నివేదిక ఆధారంగా జెపి వెంచర్స్ ఏజెన్సీకి షోకాజ్ నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. ప్రజల అవసరాల మేరకు ఇసుక రేవును నూతనంగా గుర్తించామని తెలిపారు. జువ్వలపాలెం-2 ఇసుక రేవులో ఇసుక లభ్యత ఉందన్నారు. జిల్లా మైన్స్ ఏడి రాజేష్, డిటిఓ పరంధామ రెడ్డి, కాలుష్య నియంత్రణ బోర్డు అధికారి రాఘవేంద్రరావు, బాపట్ల ఆర్డీవో పి.గ్లోరియా, రేపల్లె ఆర్డిఓ రామలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



## అన్నాకి మల్లారెడ్డి అభినందనలు

మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక జవహర్ నగర్ కాలని నందు సోమవారం రోజున జరిగిన మార్కాపురం మండల ఉపాధ్యక్ష ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా విజయం సాధించిన కుందురు మల్లారెడ్డి గిద్దలూరు మాజి శాసనసభ్యులు, మార్కాపురం నియోజక వర్గ వైస్సార్సీపీ సమనవ్యకర్త అన్నా రాంబాబుని మర్యాదపూర్వకంగా కలసి శుభాభినందనలు తెలియచేశారు.

## పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా పటాన్ ఇబ్రహీం ఖాన్



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా పఠాన్ ఇబ్రహీం ఖాన్ సోమవారం నిర్వహించిన మినీ మహానాడులో పట్టణ అధ్యక్షుడు ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి అంకిత భావంతో పనిచేస్తానని, నాపై ఉన్న నమ్మకంతో పట్టణ అధ్యక్షుడు బాధ్యతలు సంపూర్ణంగా నిర్వహిస్తానని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మా అన్న అయినటువంటి మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## అనంతవరం సర్పంచ్ చెక్ పవర్ రద్దు

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని అనంతరం గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ ఉప్పలపాటి శివరామరాజు చెక్ పవర్‌ను జిల్లా పంచాయతీ అధికారి రద్దు చేశారు. వివరాలలోకి వెళితే సర్పంచి శివరామరాజు అక్రమాలపై ఉప సర్పంచ్ కసుకుర్తి భాస్కరరావు, జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేయడంతో స్పందించిన జిల్లా పంచాయతీ అధికారి అధికారుల ద్వారా అక్రమాల గురించి సమగ్రమైన రికార్డులను పరిశీలించి నిజ నిజాలు నిగ్గు తేల్చాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో అధికారులు సర్పంచ్ శివరామరాజు పనులు చేయకుండా నిధులు దుర్వినియోగం చేసి 25 లక్షలు రూపాయలు కాజేసినట్లు రుజువు అవటంతో సర్పంచ్ శివరామరాజు చెక్ పవర్‌ను రద్దుచేసి ఈఓఆర్‌డి రామ సుబ్బారావుకు చెక్ పవర్‌ను జిల్లా పంచాయతీ అధికారి ఉత్తర్వులు ఇచ్చారు.

# సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి: సిఐటియు



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి మున్సి పాలిటీలో ఒకే పని చేస్తున్న కార్మికులకు వేరువేరుగా జీతాలు ఇవ్వటాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని సిఐటియు నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు డిమా ండ్ చేశారు. రాష్ట్రవ్యాప్త కార్మిక సంఘాల పిలుపులో భాగంగా మంగళవారం అద్దం కిలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి అనంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ అద్దంకి పట్టణం రోజు రోజుకి విస్తరిస్తున్నదని తదనుగు ణంగా జనాభా సంఖ్య కూడా బాగా పెరుగుతుందని అన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వారికి సేవలు అందించే మున్సిపల్ వర్కర్ల సంఖ్య పెరగటం లేదని తద్వారా కార్మికులపై పని భారం పెరిగి తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా అన్ని ప్రాంతాల్లోనూ పారిశుధ్య సమస్యలు పెరుగుతున్నాయని తద్వారా దోమలు పెరిగి అనారోగ్య పరిస్థితులు ఏర్పడుతున్నాయని వీటన్నిటికీ పరిష్కారంగా పారిశుధ్య కార్మికుల సంఖ్యను పెంచాలని వారు డిమాండ్ చేశారు. రోజువారి కార్మికులకు, ఇంజనీరింగ్ విభాగం సిబ్బందికి ఆప్కాస్ కార్మికుల వలె 21000 జీతం అమలు చేయాలని వారు కోరారు. ఇంజనీరింగ్ విభాగం సిబ్బందికి మినిమం టైమ్ స్కేల్ వర్తింపు చేయాలని కోరారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం మేనేజర్ శ్రీదేవి కి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పి ఆదాము, అద్దంకి యూనియన్ అధ్యక్షులు భీష్మ, శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు, రైల్వే మార్గాలకు భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి



జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్అన్సారియా అధికారులకు ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా నుంచి వెళుతున్న ప్రధాన రహదారులు, రైల్వే మార్గాల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియను ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను ఏర్పాటు చేసుకొని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా చెప్పారు. ఆయా అంశాలపై మంగళవారం జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాల కృష్ణతో కలిసి సంబంధిత అధికారులతో ఆమె సమీక్షించారు. 565, 544(డి), 167(బి), 765, 544 (జీ) జాతీయ రహదారులు, నడికుడి-శ్రీ కాళహస్తి రైల్వే మార్గాల నిర్మాణ ప్రాజెక్టులపై చర్చించారు. ఆయా నిర్మాణాలకు అవసరమైన భూసేకరణ కోసం నిధుల చెల్లింపు, పెండింగ్ క్లెయిమ్స్, యాజమాన్య హక్కుల వివాదాలపై కలెక్టర్ ఆరా తీశారు. వీటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని, నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళికను ఇందుకోసం రూపొందించుకోవాలని చెప్పారు. వీటి పురోగతిపై ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తున్నట్లు ఆమె తెలిపారు. క్షేత్ర స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తానని చెప్పారు. వెలిగొండ ప్రాజెక్ట్ ముంపు గ్రామాల ప్రజలకు పరిహారము, పునరావాస కేంద్రాల ఏర్పాటు, నిధుల చెల్లింపులపైనా కలెక్టర్ ఆరా తీశారు. కొత్తపట్నం మండలంలో ఫిషింగ్ హార్బర్ ఏర్పాటుకు భూసేకరణపైన ఈసమావేశంలో చర్చించారు. పాదర్తి, గుండాయపాలెం, పిన్ని వారిపాలెం తదితర గ్రామాలలో భూముల లభ్యతను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి అవసరాన్నిబట్టి వాటిని సేకరించే విషయంలో ఒక స్పష్టత తీసుకోవాలని ఈ సందర్భముగా నిర్ణయించారు. ఈ సమావేశంలో డిఆర్వో బి. చిన ఓబులేసు, మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట్ త్రివినాగ్, కనిగిరి ఆర్డీవో వెంకట శివరామిరెడ్డి, ఒంగోలు ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న, పలువురు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఎన్‌హెచ్ఏఐ అధికారులు పాల్గొన్నారు.



## ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు

దర్శి, మేజర్‌న్యూస్:నందమూరి అభిమానుల సేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక బీసీ సంఘం కార్యాలయంలో జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు వేడుకలును ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి అభిమానులకి పంచిపెట్టారు. అనంతరం పొదిలి రోడ్డులో నివాసం ఉంటున్న అనారోగ్యంతో బాధపడుతున్న బల్లిపల్లి కాంతమ్మకు రూ.5000లు ఆర్థికసహాయం అందజేశారు. అనంతరం దర్శి నందమూరి అభిమాన సేవా సంఘం నాయకులు ధరణికోట పిచ్చయ్య మాట్లాడుతూ కళ్ళు తెరవగానే కనిపించే కలియుగ దైవం శ్రీ నందమూరి తారక రామారావు మనువడు సాహసరత్న ఆంధ్ర టైగర్ హరికృష్ణ ముద్దుల తనయుడు జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా మేము ఈ సేవా కార్యక్రమం చేయడం మాకెంతో ఆనందంగా ఉంది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ధరణికోట పిచ్చయ్య, షేక్ మునీర్ భాష, అడపాల భూపతి నాయుడు, ఆచంటి శివరామకృష్ణ, జేపీ వెంకట్రావు,ఎస్. డి మోదిన్,ధరణి కోట రామయోగి శీను, నూకల హరికృష్ణ,సీఐ. హెచ్ ఎసురత్నం, పతకమూరి మనో బ్రహ్మం,గంగవరపు కాశయ్య, కారమంచి బాలా ఖాసీం. షేక్ మస్తాన్. తదితరులు పాల్గొన్నారు.

# సీఐటీయు, రైతు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన




చీమకుర్తి, మేజర్‌న్యూస్: కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక, రైతు,ప్రజా వ్యతిరేక విధానాలు నిరసిస్తూ దేశవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు చేయాలని కేంద్ర కార్మిక సంఘాలు, రైతు సంఘాలు పిలుపులో భాగంగా మంగళవారం చీమకుర్తి వంగులూరి కృష్ణయ్య భవనం నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు సీఐటీయు., రైతు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన జరిగింది. సిఐటియు మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు అధ్యక్షత వహించారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దూకుడుగా కార్పొరేట్ కంపెనీలకు ఉపయోగపడే విధానాలను వేగంగా అమలు చేస్తా ఉన్నారని ప్రజల మీద భారాల మోపుతున్నది, ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరిస్తున్నారని, కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చారు, రైతులు గిట్టుబాటు ధరలు లేక తీవ్రంగా నష్టపోతున్నారు. నిరుద్యోగం పెరుగుతుంది. నిత్యావసర ధరలు రోజురోజుకీ పెరుగుతు న్నవి విమర్శించారు. మోడీ ప్రభుత్వం విధానాల పైన జూలై 9న దేశవ్యాప్త సమ్మె జరగబోతున్నది. కార్మిక కర్షక ఐక్యతతో జయప్రదం చేయాలన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేసి రైతుల పంటలు గిట్టుబాటు ధరలు కలిగించాలి, ఉపాధి హామీ పథకం 200 రోజులు పెంచాలి,ఉపాధి పనులు పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని, పొగాకులో గ్రేడును 20వేలకు తగకుండా కొనుగోలు చేయాలని, బర్లీ పొగాకు కొనుగోలు కొనసాగించాలని, రైతులకు రెండు లక్షల రూపాయల పంట రుణాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు సిఐటియు జిల్లా నాయకులు పూసపాటి వెంకట్రావు మాట్లాడుతూ కార్మికుల కనీస వేతనం 26,000/- రూ ఇవ్వాలని,కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, మున్సిపల్ కార్మికుల గత సమ్మె కాలపు ఒప్పందాలకు జీవోలను విడుదల చేయాలని, ముఠా కార్మికులకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తాహసిల్దారు బ్రహ్మయ్యకి కోర్కెల పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు పాటి బండ్ల పద్మ, బిందె ఆంజనేయులు కనకరాజు, పి.ఏడుకొండలు రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు బెజవాడ శ్రీను కె.చిన్నపరెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు సేలం ఆదినారాయణ, కెవిపిఎస్ మండల కార్యదర్శి టి.రామారావు, ప్రజానాట్యమండలి జిల్లా నాయ కులు పొత్తూరి సురేష్ రైతు సంఘం మండల నాయకులు కొల్లూరి వెంకటేశ్వర్లు నల్లూరి కృష్ణయ్య పి నరసింహారావు పి జానీ తదితరులు పాల్గొన్నారు.

## 23 నుండి గంగమ్మతల్లి తిరునాళ్ళ మహోత్సవం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురం పట్టణం డిజిపేట రహదారి మార్గంలో కెజిబివి సమీపంలో గల శ్రీగంగమ్మతల్లి దేవస్థానం తిరుణాళ్ళ మహోత్సవం ఈనెల 23వ తేది శుక్రవారం నుండి 25వతేది ఆదివారం వరకు అత్యంత వైభవంగా నిర్వహించబడునని దేవస్థానం కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం పుట్టబంగారం తీసుకువచ్చి సాయంత్రం విచిత్ర వేషధారణలు కనకతప్పెట్లు కోలాటప్రదర్శన సాంస్కృతిక కార్యక్రమాల మధ్య బాణసంచా పేలుళ్లతో అంగరంగ వైభవంగా గంగమ్మతల్లి గ్రామోత్సవం పురవీధుల్లో నిర్వహించబడునని తెలిపారు. అదేవిధంగా రెండవరోజు శనివారం ఉదయం ముద్దాపోలు కార్యక్రమం సాయంత్రం రాయబారం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చివరిరోజు ఆదివారం ఉదయం గంగమ్మతల్లికి పొంగళ్ళు నైవేద్యం సమర్పించి అనంతరం భక్తులకు మహా భోజన వితరణ కార్యక్రమం నిర్వహిస్తామని మండల పరిసర గ్రామాల ప్రజలు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించి గంగమ్మతల్లి ఆశీర్వాదం పొంది ఉత్సవాలు విజయవంతంచేయాలని దేవస్థానం నిర్వాహకులు తెలిపారు.



## దళిత విద్యార్థి జేమ్స్‌పై దాడి అనాగరిక చర్య

### - సుజన్ మాదిగ, వెంగలరావు -

ఒంగోలు, మేజర్‌న్యూస్:తిరుపతి విద్యానికేతన్‌లో బి.టెక్ చదువుకుంటున్న దళిత విద్యార్థి జేమ్స్‌పై జరిగిన దాడి అనాగరిక చర్య, అవమానకరమైన దాడి అని మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ, దళిత సంఘాల ఐక్యవేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చప్పిడి వెంగళరావులు సంయుక్తంగా మంగళవారం జరిగిన సమావేశంలో ఖండించారు. గత రెండు రోజుల క్రితం తిరుపతిలో బీటెక్ చదువుతున్న దళిత విద్యార్థి జేమ్స్‌పై, యశ్వంత్‌నాయుడు అతని అనుచరులు విచక్షణరహితంగా దాడిచేసి, కులం పేరుతో దూషించి, తన మూత్రాన్ని తనకే తాగించి సభ్య సమాజం తలదించుకునేలా, పాశవిక చర్య చేసిన దోషులను కఠినంగా హత్యాయత్నం నేరం, ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దేశానికి స్వాతంత్రంవచ్చి 75ఏళ్లు దాటుతున్నప్పటికీ, పాలకులు మారిన దళితులపై దాడులు, అవమానాలు ఇంకా ఆగలేదని, బీటెక్ విద్యార్థి జేమ్స్‌పై జరిగిన దాడితో మరోసారి రుజువైందన్నారు. అగ్రకులానికి చెందిన యస్వంత్ నాయుడు అతని అనుచరులు జేమ్స్‌పై చేసిన పాశవిక చర్యద్వారా, కులవివక్ష సమాజం నుండి వెళ్లలేదని మరోసారి రుజువైందన్నారు.ఈ కేసులో దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని, యశ్వంత్ నాయుడుకు సహకరించిన ప్రతి ఒక్కరినీ వదలకుండా కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ పిఎస్ నాయకులు గద్దే త్యాగరాజు, చాట్ల మహేష్, విజయరాజు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# మా స్థలం మాకు ఇప్పించండి

స్థలంలోకి వెళితే అడ్డుకుంటున్నారు

మీడియాతో బాధితురాలు వడ్డెపాలెం నివాసి ఆశాభి ఆవేదన



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం మాకు కేటాయించిన స్థలంలోకి మమ్మల్ని వెళ్లనివ్వకుండా కొందరు అడ్డుకుంటూ భయాందోళనకు గురి చేస్తున్నారని ఒంగోలు వాసి ఆశాభీ వాపోయారు. మంగళవారం నగరంలోని ఎంసీఏ భవన్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో బాధితురాలు ఆశాభి పూర్తి వివరాలను తెలియజేశారు. తన భర్త షేక్ ఖాజావలి 2001లో పోలీస్ స్టేషన్లో లాకప్ డెత్ అయ్యారు. దీంతో అప్పటి కలెక్టర్ ఎస్పీ ద్వారా రూ. 20 వేలు పరిహారం, పాత సుజాతనగర్‌లోని సర్వే నెంబర్ 279/1బి1లో 0.021/2 సెంట్ల భూమిని ఇచ్చారన్నారు. అయితే అప్పటి నుండి ఆ స్థలంలో తాము గుడిసె వేసుకుంటుండగా పేరయ్య అనే వ్యక్తి తమకు అడ్డు తగులుతున్నారు. తమను స్థలంలోకి రానివ్వకుండా భయభ్రాంతులకు గురి చేస్తున్నరని ఆరోపించారు. పేరయ్య కోర్టులో కేసు వేశారని, కోర్టులో కూడా తమకు అనుకూలంగానే తీర్పు వచ్చిందని పేర్కొన్నారు. అయినప్పటికీ పేరయ్య తనని స్థలంలోకి రానివ్వకుండా అడ్డుకుంటున్నారని పేర్కొన్నారు. అధికారులు చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా ఫలితం లేదన్నారు. చివరకు మునిసిపాలిటీ వారు కూడా మున్సిపాలిటీ స్థలం అంటూ బోర్డులు పెట్టారని పేర్కొన్నారు. చివరికి కలెక్టర్‌ను కలిసినా ఫలితం లేదన్నారు. వెంటనే అధికారులు స్పందించి నాకు కేటాయించిన స్థలాన్ని తమకు ఇప్పించవలసిందిగా కోరారు. ఈ సమావేశంలో ఆశాభి ఇద్దరు కుమార్తెలు పాల్గొన్నారు.

## బిజేపి శ్రేణులు సంఘీభావ తిరంగా ర్యాలీ




కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : పాక్ ఉగ్రవాద చర్యలను ఖండిస్తూ భారత దేశ త్రివిధ దళాలకు, ప్రభుత్వానికి సంఘీభావం తెలుపుతూ బీజేపీ పార్టీ శ్రేణులు కొత్తపట్నం పల్లేపాలెంలో తీరంగార్యాలి నిర్వహించారు మంగళవారం బీజేపీ కొత్తపట్నం ఇన్చార్జి మాకినేని అమరసింహం సారథ్యంలో జరిగిన ర్యాలీని జిల్లా అధ్యక్షులు శెగ్గెం శ్రీనివాసరావు ప్రారంభించారు. భారత మాతకు జై అంటూ నినాదాలతో గ్రామంలో ర్యాలీ సాగింది. మోడీ నాయకత్వంలో దేశ భద్రత పటిష్టంగా ఉందనడానికి ఆపరేషన్ సింధూరం ప్రత్యక్షంగా చూసామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జి.వీరభద్రాచారి, జె.రమాదేవి, హోనం ఆషారావు, కాటా రాధాక్రిష్ణ, సుబ్బారెడ్డి, పెరుమాళ్ళు, రామారావు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# క్రియా వాలంటీర్లకు సభ్యత్వ కిట్లు పంపిణీ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమం సందర్భంగా క్రియ వాలంటీర్లకు సభ్యత్వ కిట్లను జనసేన పార్టీ కార్యాలయంలో సోమవారం సాయంత్రం బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త నామన శివన్నారాయణ స్వయంగా అందజేశారు. ప్రతి జన సైనికుడికి, వీర మహిళలకు కిట్లు అందించడమే కాకుండా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ లెటర్ ద్వారా పంపిన ప్రత్యేక సందేశాన్ని ప్రతి ఒక్కరికి అందిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సాధారణ కార్యకర్తను గుర్తించడంలో జనసేన ఎప్పుడూ ముందుంటుందని, ప్రతి గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి ఈ క్రియాశీలక సభ్యత్వ కార్యక్ర మం ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. క్రియాశీలక సభ్యత్వ నమోదు విషయంలో బాపట్ల నియోజకవర్గంలో ఉన్నత స్థానంలో నిలవడానికి గాను సహకరించిన కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంవత్సరం జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ స్వయంగా క్రియ వాలంటీర్లకు కిట్లు అందజేయడం ఆనందంగా ఉందని, కార్యకర్తలను గుర్తించి ప్రోత్స హించడం ద్వారా మరింత బలంగా పనిచేయడానికి స్ఫూర్తి లభిస్తుందని అన్నారు. ఇది వరకూ ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా జనసేన పార్టీ క్రియ మెంబర్షిప్ తీసుకున్న కార్యకర్తలకు ప్రమాద బీమా కల్పిస్తున్నదని చని పోయిన సభ్యుడికి రూ.5 లక్షల బీమా, గాయపడిన సభ్యుడికి రూ.10,000 నుంచి రూ.50,000 వరకు వైద్య ఖర్చుల సహాయం అందించడం పై హర్షం వ్యక్తం చేశారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కి, పార్టీ తరపున సహకరించిన ప్రతి ఒక్కరి కి బాపట్ల పట్టణ మండల జన సైనికుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బాపట్ల నియోజకవర్గ యువజన నాయకులు వీర మహిళలు క్రియాశీలక వాలంటీర్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సెయింట్‌ఆన్స్‌లో ఏపీ ఈసెట్ పరీక్షలు

వేటపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలోని సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏపీ ఈసెట్ పరీక్షలు నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జగదీష్ బాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో జెఎన్‌టీయు కాకినాడ పర్యవేక్షణలో నిర్వహిస్తున్న ఫార్మసి, అగ్రికల్చర్‌లో ప్రవేశాలకు కామన్ ఎంట్రన్స్ టెస్ట్ 2025ను కళాశాలలోని అత్యాధునిక ల్యాబ్స్‌లో నిర్వహించడం జరిగిందని తెలిపారు. పరీక్షలకు ఉదయం 176 మంది విద్యార్థులకు గాను 159, సాయంత్రం 175 మందికి గాను 167 మంది హాజరైనట్లు తెలిపారు. ఈ పరీక్షలకు జెఎన్‌టీయు కాకినాడ నుండి నియమించబడిన పరిశీలకులు పరీక్షలు సజావుగా జరిగే విధంగా చర్యలు చేపట్టారు.

## ప్రభుత్వ పథకాలపై రైతులకు ఏవో అవగాహన



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలం పందిళ్లపల్లి గ్రామంలో పంట ధ్రువీకరణ పత్రం, అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ అదేవిధంగా సాయిల్ హెల్త్ కార్డు మీద మండల వ్యవసాయ అధికారి ఐ.కాశీ విశ్వనాథ్ రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఇప్పటివరకు వేటపాలెం మండలం నందు సిసిఆర్సి కార్డులు 55 మంది రైతులకు, అన్నదాత సుఖీభవ 1755 మంది రైతులను డేటా వెరిఫికేషన్ చేయడం జరిగింది. అదేవిధంగా ఇప్పటివరకు మట్టి పరీక్ష కోసం 600 మట్టి శాంపిల్స్ కలెక్షన్ చేయడం జరిగిందని తెలుపుతూ, ప్రతి కౌలుదారుడు విధిగా పంట ధ్రువీకరణ పత్రం పొందాలని, అన్నదాత సుఖీభవ ఆధార్ వెరిఫికేషన్ చేయించుకోవాలని మట్టి పరీక్షలు చేయించుకోవాలని వ్యవసాయ అధికారి రైతులను విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమం నందు రైతు సేవ కేంద్రం అసిస్టెంట్లు, విఆర్ఓ, పంచాయతీ సెక్రెటరీ పాల్గొన్నారు.

## మహానాడు కమిటీలలో గొట్టిపాటి లక్ష్మి నియామకం



దర్శి, మేజర్‌న్యూస్: కడపలో ఈ నెల 27, 28, 29 తేదీల్లో జరగనున్న పసుపు పండుగ మహానాడుకు టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మహానాడు కమిటీలను రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు నియమించారు. మహానాడు 2025 రక్తదానం, మెడికల్ క్యాంప్ కమిటీలో మెంబర్‌గా దర్శి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మిని నియమించినందుకు జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్, రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుకి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ధన్యవాదాలు తెలిపారు.

## ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు గొప్ప ధైర్యశాలి: బంకా చిరంజీవి



ఒంగోలు, మేజర్ న్యూస్: నగరంలో ఉన్న ప్రకాశం జిల్లా కలెక్టరు కార్యాలయం ఆవర ణంలో ఉన్న టంగుటూరి ప్రకాశం పంతులు శిలా విగ్రహానికి పుష్పమాలతో అలంకరించి వారి 68వ వర్ధంతి వేడుకలను బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బంక చిరంజీవి ఆధ్వ ర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బంక చిరంజీవి మాట్లా డుతూ మన దేశ స్వాతంత్రం కొరకు పోరాడిన స్వాతంత్ర్య సమరవీరుల్లో టంగుటూరు ప్రకాశం పంతులుగారు కొనియాడదగ్గ గొప్ప నాయకుడని అన్నారు. వారు ప్రకాశం జిల్లాలో పుట్టటం ఈ జిల్లా వారు చేసుకున్న అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ జస్టిస్ ఫోరం నాయకులు అంగలకుర్తి నరసింహారావు, బీసీ నాయకులు పెద్దన్న, యాదవ జేఏసీ అధ్యక్షులు చిరుమామిళ్ల గోపి మురళి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయానికి పది సెంట్ల స్థలం కేటాయింపు



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి శాఖా గ్రంథాలయ శాశ్వత భవన నిర్మా ణానికి రెవిన్యూ అధికారులు పది సెం ట్ల భూమిని కేటాయించారు. ఎన్నెస్పీ పరిధి లోని వెలుగు కార్యాలయం ఎదుట పది సెంట్ల భూమిని మంగళ వారం ఉదయం రెవిన్యూ అధికారులు కొలతలు వేయించి హద్దరుళ్లు నిర్ణయి ంచారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి మాట్లాడుతూ గ్రంథాలయ శాశ్వత భవన నిర్మాణానికి మంత్రి గొట్టిపాటి కృషితోనే సాధ్యపడిందని అన్నారు. భవన నిర్మాణం విషయంలో వారి ఆదేశాల మేరకు నడుచుకుంటామన్నారు. సృజన అధ్యక్షులు గాడే పల్లి దివాకర్ దత్తు మాట్లాడుతూ గ్రంథాల యానికి రెవెన్యూ అధికారుల స్థలం కేటాయిం చడంతో పట్టణ ప్రజల చిరకాల కోరిక నెరవేరి ందన్నారు. అందరికీ అందుబాటులో గ్రంథాల యం ఏర్పాటు వలన విజ్ఞానం పెంపొందిం చుకోవచ్చన్నారు. కార్యక్రమంలో పట్టణ అభి వృద్ధి కమిటీ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు, గ్రంథపాలకురాలు వసుంధరా దేవి, విశ్రాంత గ్రంథపాలకులు సుగుణారావు, విశ్రాంత ఉప కలెక్టర్ పల్లపాటి పేరయ్య, దేవ పాలన, జ్యోతి చంద్రమౌళి, గోవాడ శ్రీకాంత్, చెన్నుపల్లి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## కిశోర బాలికల సాధికారత మనందరి బాధ్యత




కొల్లూరు, మేజర్‌న్యూస్:కిశోరి బాలికల సాధికారత కోసం ప్రజలందరూ బాధ్యత తీసు కోవాలని కొల్లూరు సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వై జర్ టి విజయలక్ష్మి అన్నారు మంగళవారం ఎస్సీ ఏరియా లోని అంగన్వాడీ కేంద్రంలో కిశోరీ వికా సం కార్యక్రమం జరిగింది. ఈ సమావే శంలో విజయలక్ష్మి మాట్లాడుతూ లింగ బేధం లేకుండా ఆడ మగ పిల్లలను సమా నం గా చూడాలన్నారు మహిళలపై లింగ వివక్షత ఎక్కువగా ఉందని ప్రజలలో మార్పు తీసుకురా వాలన్నారు. అసమాన అక్షరాస్యత రేట్లు వంటి వాస్తవాల ద్వారా ఈ లింగ అస మానతలు సమాజంలో కనబడుతున్నా య న్నారు. తల్లిద ండ్రులు ఆడపిల్లల పట్ల నిర్లక్ష్యం చూపకుండా, వివక్షత చూపకుండా పిల్లల ందరినీ సమా నంగా సమాజంలో తీర్చిదిద్దార న్నారు. రుతు క్రమ సమయంలో బాలికలు పరి శుభ్రత పాటించాలన్నారు. కిశోరీ బాలికలకు సంపూర్ణ ఆరోగ్యం వంటి శుభ్రత ,విద్య ప్రాముఖ్యతపై పలు సూచనలు ఇచ్చారన్నారు. ప్రభుత్వం బాలికలకు ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి హెల్పర్లు కిశోర బాధితులు పాల్గొన్నారు.

## సీతారాంపురం డీలర్‌ను కలసిన దద్దాల



హనుమంతునిపాడు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని సీతారాం పురం (తురకపల్లి) పంచాయతీకి చెందిన వైసీపీ నాయకులు, మాజీ రేషన్ డీలర్ తాతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డిని వైయస్ఆర్ సీపీ కనిగిరి ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ కలిసి కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఆయనను రేషన్ డీలర్‌గా తొలగించిన విషయం గురించి ఆరా తీసి ఆయన ఆరోగ్య యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో గాయం బలరామిరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి యక్కంటి, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి,సర్పంచ్ రవీంద్రా రెడ్డి,కందుల రమణారెడ్డి, కల్వకురి చంద్ర, కందుల యోగి రెడ్డి, ఉమామహేశ్వరరావు, దేవి రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, చిట్యాల నాగార్జున రెడ్డి , ఏరువా వెంకట రెడ్డి , సైకం ఏడుకొండలు రెడ్డి, గొబ్బిళ్ళ శ్రీను, సాల్మన్ రాజు, సాంబిరెడ్డి, గాలం రామకృష్ణ , కేతిబోయిన వెంకట కాశయ్య, దేవి రెడ్డి వెంకటస్వామి రెడ్డి, మన పార్టీ మోహన్ రెడ్డి, కోటపాటి రవీంద్రారెడ్డి, రాయ తిరుప తిరెడ్డి, పెరుగు ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.



## లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

టంగుటూరు, మేజర్‌న్యూస్: కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా నాయకులు వి.బాలకోటయ్య మాట్లాడుతూ కేంద్రంలో అధికారుల ఉన్న మోడీ ప్రభుత్వం కార్మికులకు నష్టం కలిగించే విధంగా నాలుగు లేబర్ కోడ్‌లను తేవడం దుర్మార్గం అన్నారు. ఈ విధానాలు మార్చుకోకపోతే ప్రజలే మోడీ ప్రభుత్వం తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. సిఐటియు జిల్లా నాయ కులు రాము మాట్లాడుతూ టోల్ ప్లాజా కార్మికులకు రావల సిన పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని తెలిపారు. అన ంతరం తహసిల్దార్ గుండ్లతోటి ఆంజనేయు లుకు నాయ కులు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ వి.మోజెస్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## కిశోర బాలికలకు లింగ వివక్షపై అవగాహన



కనిగిరి, మేజర్‌న్యూస్: బంగారు బాల్యం, కిశోర వికాసం కార్యక్రమంలో భాగంగా మంగళవారం కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని చింతలపాలెం ఎస్‌సి కాలనీ ప్రాథమిక పాఠశాల నందు కిశోర బాలికలకు లింగ వివక్ష పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కిశోర బాలికలకు లింగ వివక్షత గురించి అవగాహన కల్పించడం అనేది సమాజంలో లింగ సమానత్వం సాధించడానికి చాలా ముఖ్యమని సీడీపీఓ పి.సరోజిని అన్నారు. ఈ అవ గాహన ద్వారా బాలికలు లింగ వివక్షతను ఎదుర్కోవడానికి, సమాజంలో మార్పు తీసుకురావడానికి సహాయపడతారని తెలిపారు. లింగ వివక్షత వివిధ రూపాలు, లింగ సమానత్వం ప్రాముఖ్యత, లింగ వివక్షను ఎదుర్కొనుటకు మార్గదర్శకాలపై, 100, 112, 181, 1098 హెల్ప్ లైన్ నెంబర్లపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ సుమతి, మహిళా పోలీస్‌లు అనూష, లక్ష్మి, హెల్త్ సూపర్ వైజర్ ఉమామహేశ్వరరావు, ఎఎన్ఎం శైలజ, పారా లీగల్ వాలంటీర్, సర్టిఫైడ్ మాస్టర్ రిసోర్స్ పర్సన్ గుడ్ హెల్ప్ రమేష్ బాబు, అంగన్వాడీ టీచర్స్, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ ఆయాలు, బంగారు బాల్యం కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గిట్టుబాటు ధరకు నల్లబర్లి పొగాకును కొనుగోలు చేయాలి






## నల్లబర్లీ పొగాకు రైతుల ధర్నాలో రైతుల డిమాండ్

పంగులూరు, మేజర్‌న్యూస్:నల్లబర్లి పొగాకును మార్క్ ఫెడ్ ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, గిట్టుబాటు ధరకు రైతుల దగ్గర ఉన్న పొగాకు మొత్తం కొనాలని కోరుతూ కౌలు రైతు సంఘం రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పంగులూరు తాసిల్దార్ కార్యాలయం ముందు రైతులు ధర్నా చేశారు. పొగాకు కొనుగోలు చేయకపోతే తాము ముందు ముందు వ్యవసాయం చేయలేమని భీష్మించుకుని కూర్చున్నారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి నాగబోయిన రంగారావు మాట్లాడుతూ, నల్లబర్లి పొగాకు రైతుల పొగాకు కొనుగోలు సమస్య నుండి తప్పించుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, తక్షణమే రైతుల వద్ద ఉన్న నల్లబర్లి పొగాకు మొత్తాన్ని ప్రభుత్వం మార్క్ఫెడ్ ద్వారా గాని, కంపెనీల ద్వారా గాని కొనుగోలు చేయించాలని అన్నారు. రైతు సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు మాట్లాడుతూ, పొగాకు కంపెనీల మాటలు నమ్మి రైతులు మోసపోయారని, రైతులు గమనించి ఏజెంట్ హర్షను పట్టుకొని నాయకులు ముందు ఉంచారు. అతని ద్వారా చిలకలూరిపేటలో ఉండే కంపెనీ మేనేజర్ ప్రసాద్ తో తాసిల్దార్ సింగారావు, నాగబోయిన రంగారావు సెల్ఫోన్ ద్వారా మాట్లాడారు. రైతుల వద్ద ఉన్న నల్లబర్లీ పొగాకు మొత్తం తక్షణమే కొనుగోలు చేయాలని, పంగులూరు ఇంకొల్లు ప్రాంతంలో ఒక కొనుగోలు కేంద్రాన్ని స్థాపించాలని నాగబోయిన రంగారావు ఈ సందర్భంగా కోరారు. అంతకుముందు ఒక గోడౌన్ లో ఉన్న నల్ల బర్లి పొగాకు వర్షానికి ఏ విధంగా చెడిపోతుందో తాసిల్దార్ సింగారావుకు చూపించారు. అనంతరం తాసిల్దార్ సింగారావుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం బాపట్ల జిల్లా అధ్యక్షుడు రాయిని వినోద్ బాబు, నాయకులు గుడిపాటి మల్లారెడ్డి, తలపనేని సుబ్బారావు, పోతుగంటి ఆదం సాహెబ్, నాయపాము ప్రభాకర్, అద్దంకి సుబ్బారావు, మద్దినేని సుబ్బరామయ్య, నాయపాము జాన్, ఉన్నం అంజయ్య, మాగులూరి చంద్రశేఖర్, వీరాంజనేయులు, గొర్రె వేణుబాబు, గోగుమళ్ళ సింగయ్య, పాలపర్తి ఓజ, బాచిన శేషగిరి పాల్గొన్నారు.

# స్వచ్ఛ పొదిలికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

## నగర పంచాయతీ కమిషనర్ నారాయణరెడ్డి



పొదిలి, మేజర్‌న్యూస్: స్వచ్ఛ పొదిలికి ప్రతి ఒక్కరు సహకరించాలని నగర పంచాయతీ కమిషనర్ కే.ఎల్.నారాయణరెడ్డి కోరారు. మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి దృష్టి పొదిలి అభివృద్ధిపై ఉందని ఆయన ఆలోచనలకు అనుగుణంగా పట్టణ ప్రజల సహకారంతో పట్టణాన్ని పచ్చదనంతో నింపి ఆహ్లాద కరమైన వాతావరణం కల్పించి అభి వృద్ధివైపు పయనించేలాగ ప్రయత్నిస్తున్నామని చెప్పారు. అందులో భాగంగా మంగళవారం ఉదయం పట్టణంలో జరుగుతున్న పారిశుధ్య పనులను ఒంగోలు ప్రధానరోడ్డు ప్రక్కన జరుగుతున్న పూడికతీత పనులను పర్యవేక్షించారు. రోడ్డుపక్క ఆక్రమణ చేసుకుని వ్యాపారాలు చేసుకునేవారు మూడు రోజుల్లోపు ఖాళీ చేయాలని లేకుంటే నగర పంచాయతీ సిబ్బందిచే ఖాళీ చేయించి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది హెచ్చరించారు. మాటకే చిన్నబస్టాండ్ పెద్దఅక్రమాలు ఇప్పటినుండి చిన్న బస్ స్టాండు సెంటర్లో ఎవరైనా సరే వ్యాపారం చేసుకునే వాళ్ళు పొదిలి పురపాలక సంఘానికి మాత్రమే అద్దె చెల్లించి రసీదు తీసుకొని షాపులు నిర్వహించుకోవాలి. ఇతరులకి అద్దెలు లేదా లీజు మొత్తము చెల్లించిన యెడల అటువంటివారిపై చట్ట ప్రకారము చర్యలు తీసుకోబడును. అక్రమార్కులు అడ్డూ అదుపు లేకుండా మమ్మల్ని ఎవరు ఏమి చేస్తారులే అనే చందాన అక్రమ దందాలు చేస్తూ పురపాక సంఘంకి వచ్చే లక్షల ఆదాయానికి గండి కొడుతున్నారు. ముక్కుసూటిగా అడిగితే మేము ఎండోమెంట్ డిపార్ట్మెంట్ వారికి డబ్బులు చెల్లిస్తున్నామని, మాకు బంకులు వేరేవాళ్ళు అద్దెకు ఇచ్చారని చెప్పుచున్నారు. ప్రతి బంకు లీజు దారుడు 2500 నుండి 5000 వరకు అద్దెలు వసూలు చేస్తున్నట్టు కమిషనర్ దృష్టికి వచ్చింది. ఈ సందర్భంగా కమిషనర్ పొదిలి వారు అద్దె దారుల తో సొమ్మొకడిది సోకొకడిది అన్నట్టు పొదిలి మున్సిపల్ స్థలాలు ఆక్రమించి వాడు ఎవడో అద్దెకు ఇస్తే, అద్దెకు తీసుకొనే వాళ్ళు ఇవి మున్సిపాలిటీ స్థలాలు కదా అద్దె మీకెందుకు ఇవ్వాలి అని తప్పును ప్రశ్నించే వాడు లేక పోవడం, పురపాలక సంఘం సిబ్బంది అలసత్వం వల్ల ఇన్ని అక్రమాలు జరుగుతున్నవి దీనివల్ల పొదిలి పురపాలక సంఘం ఆదాయానికి భారీగా గండి కొట్టడం జరిగిందని కమిషనర్ గమనించారు. కావున మున్సిపాలిటీ ఆస్తులు కాపాడుకొని వాటి వల్ల వచ్చే ఆదాయానికి గండి పడకుండా జాగ్రత్త వహిస్తే అభివృద్ధి అనేది దానంతట అదే జరుగుతుంది అని అందరూ తెలుసు కోవాలి. ఎవరైనా సరే వ్యాపారం చేసుకునే వాళ్ళు పొదిలి పురపాలక సంఘానికి మాత్రమే అద్దె చెల్లించి రసీదు తీసుకొని షాపులు నిర్వహించుకోవాలన్నారు. నగర పంచాయతీ స్వచ్ఛత కోసం ప్రజలు సహకరించాలని కోరారు.

## టంగుటూరి ప్రకాశం పంతులు త్యాగం ఆదర్శవంతం: డాక్టర్ మద్దాళి

### చీమకుర్తిలో ప్రకాశం పంతులుకు ఘన నివాళులు



చీమకుర్తి,మేజర్‌న్యూస్: స్వాతంత్ర సమరయోధుడు, ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు త్యాగం ఆదర్శవంతమైందని శ్రీ అభయ కళారాధన సాంస్కృతిక సాహిత్య సేవా సంస్థ, శ్రీఅభయసేవ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మద్దాళి మాధవ పేర్కొన్నారు పట్టణంలో టంగుటూరు ప్రకాశం పంతులు 69వ వర్ధంతిని శ్రీఅభయకళారాధన సాంస్కృతిక సాహిత్య సేవా సంస్థ, శ్రీ అభయ సేవ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మద్దాళి మాధవరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న ప్రకాశం పంతులు విగ్రహానికి డాక్టర్ మద్దాళి మాధవరావు పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడుతూ ప్రకాశం పంతులు సేవలను రాబోయే తరం గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి బ్రాహ్మణ సేవా సమితి సభ్యులు ఇలపావులూరు శ్రీధర్ శర్మ,, సీ. హెచ్. రమేష్, సివిఎన్ ప్రసాదు, సీతాపతి, చీమకుర్తి కమల మోహన్ రావు, వేమూరి సుబ్బరామయ్య, మనోజ్ మంజునాథ తదితరులు పాల్గొన్నారు..

## ఏపీడబ్ల్యూజేఎఫ్ నూతన కమిటీ ఎన్నిక



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ గెస్ట్ హౌస్ నందు మంగళవారం కనిగిరి నియోజకవర్గం ఏపీడబ్ల్యూజేఎఫ్ నూతన కమిటీ ఎన్నిక జరిగింది. ప్రకాశం జిల్లా ఏపీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు గొట్టిపాటి నాగేశ్వరరావు, సిహెచ్ బ్రహ్మంల సమక్షంలో నూతన కమిటీ ఎన్నిక జరిగింది. కనిగిరి ఏపీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడిగా షేక్ మస్తాన్ బాషా, ప్రధాన కార్యదర్శిగా సిహెచ్ నరసింహ(బుజ్జి) ఉపాధ్యక్షులుగా వై.కొండల్ రావు, గురవయ్య, సహయ కార్యదర్శులుగా కటికల్లా బాదుల్లా, అంజిరెడ్డి, నజీర్ బాషా, కోశాధికారిగా బత్తుల నాగేశ్వర రావును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శి గొట్టిపాటి నాగేశ్వర రావు, బ్రహ్మంలు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ యూనియన్ పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు భక్తవత్సలం, లక్ష్మణ చారి, కనిగిరి నియోజకవర్గంలోని జర్నలిస్టులందరూ పాల్గొన్నారు.




## జిల్లా గ్రంధాలయంలో 20వ రోజుకు చేరిన వేసవి విజ్ఞాన శిబిరం

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని జిల్లా కేంద్ర గ్రంధాలయంలో మంగళవారం ఆంధ్రప్రదేశ్ పౌర గ్రంథాలయ శాఖ ఆధీనంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా 20వ రోజు కార్యక్రమాలకు 27 మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరైనారు. వేసవి విజ్ఞాన శిబిరంను జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి సందర్శించారు. పిల్లలు నేర్చుకుంటున్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మొదటగా గ్రంథాలయ సిబ్బంది పిల్లలతో పుస్తక పఠనం, కథలు చదివించడం చేశారు. తదుపరి టి.శ్రీనివాసరావు యోగా క్లాస్‌లో పిల్లలకు ఆసనాలు వేయటం, ధ్యానం చేయటం నేర్పించారు. తదుపరి వి.వెంకయ్య మాస్టర్ స్పోకెన్ ఇంగ్లీషు క్లాస్‌లో కామన్ వెర్బ్‌ఫామ్ గురించి బోధించారు. తదుపరి ఆర్.బిందుమణి ఆర్ట్, క్రాఫ్ట్ క్లాసులో పేపర్స్‌తో అందమైన బొమ్మలు చేయటం నేర్పించారు. తదుపరి లూసిడా హ్యాండ్ రైటింగ్, గుడ్ హ్యాండ్ రైటింగ్ వ్రాయటం నేర్పించారు. తదుపరి సృష్టి ఆర్ట్స్ అకాడమీ వారు టి.రవీంద్ర, శిరీష డ్రాయింగ్ క్లాస్‌లో అందమైన చిత్రాలు గీయటం నేర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప గ్రంథ పాలకురాలు బొమ్మల కోటేశ్వరి, గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు పిల్లలను గ్రంథాలయానికి పంపించండి

టంగుటూరు, మేజర్‌న్యూస్: తల్లిదండ్రులు తమ పిల్లలను గ్రంథాలయానికి పంపించాలని గ్రంథాలయ నిర్వాహకులు జి.వర్ధన్ రాజ్ తెలిపారు. వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా మంగళవారం పిల్లలకు ఇంగ్లీష్ క్లాసులు, కథలు చెప్పించడం ద్వారా పిల్లలు విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దబడుతున్నారని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులు గ్రంథాలయంలోని అన్ని రకాల పుస్తకాలు చదివేలా అలవాటు చేస్తున్నట్లు వర్ధన్ రాజు తెలిపారు.

## ఉపాధి పథకం పనిదినాలు పెంచాలి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మహాత్మ గాంధి జాతీయ ఉపాధిహామీ పథకం కింద 200రోజులు కూలీలకు పనిదినాలు కల్పించాలని కోరుతూ మంగళవారం మండలంలో ఉప్పలపాడు, నల్లమడుగుల, అరివేముల సచివాలయంల కార్యదర్శులకు అదేవిధంగా మండల తహశీల్దార్ పి.వెంకటేశ్వర్లుకు సిపియం అనుబంధ వ్యవసాయ కార్మిక సంఘం,రైతుసంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మికసంఘం నాయకులు ఊసావెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధి కూలీల పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని రోజువారీ వేతనం 600 రూపాయలు నిర్ణయించాలని భీమాసదుపాయం కల్పించాలని ఉపాధి పనుల్లో అవినీతి అక్రమాలు జరగకుండా చూడాలని తదితర డిమాండ్లపై వినతిపత్రాలు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఊసా వెంకటేశ్వర్లు, తిరుపతిరాజు, తులసీరావు, అజీద్ బాషా, యేసుదాసు, నారయ్య, రామయ్య, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఒంగోలులో 23న ఏపీ డబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభలు

దర్శి, మేజర్‌న్యూస్: ఒంగోలులో ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభలు ఈనెల 23న జరగనున్నాయి. ఈకార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలతో పాటు జిల్లా నలుమూలల నుంచి జర్నలిస్టులు భారీగా తరలి రావాలని జిల్లా అధ్యక్షులు కార్యదర్శి గొట్టిపాటి నాగేశ్వరరావు, యస్‌వి బ్రహ్మం పిలుపునిచ్చారు. ఈ నెల 23వ తేదీ శుక్రవారం ఉదయం 10గంటలకు ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభ ఒంగోలు డీ మార్ట్ సమీపంలోని ఎమ్మెస్ కల్యాణమండపంలో జరుగుతుందని మహాసభ కార్య క్రమానికి మంత్రులు, ఎమ్మెల్యేలు, వివిధ పార్టీల నేతలు హాజరు కానున్నారు. జిల్లా నలు మూలల నుంచి జర్నలిస్టు మిత్రులు 23వ తేది ఉదయం 9.30 కల్ల హాజరు కాగలరని ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు వి.భక్తవత్సలం జిల్లా అధ్యక్ష, కార్యదర్శి గొట్టిపాటి నాగేశ్వరరావు, యస్‌వి బ్రహ్మం కోరారు.

# రెవెన్యూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి

**ప్రభుత్వ భూములను ఆక్రమించుకునే వారిపై కఠిన చర్యలు తీసుకోండి**

**భూముల రీసర్వే ప్రక్రియ పూర్తిపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా రెవెన్యూ అధికారులకు ఆదేశం**





ఒంగోలు, మేజర్‌న్యూస్: క్షేత్రస్థాయిలో ఎలాంటి పెండింగ్ లేకుండా రెవెన్యూ సమస్యలను సత్వరం పరిష్కరించేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా రెవెన్యూ డివిజనల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణతో కలసి రెవెన్యూ అధికారులతో సమావేశమై,'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో వచ్చిన అర్జీల పరిష్కారం, జిల్లాలో వివిధ ప్రాజెక్టులకు భూసేకరణ, భూఅప్పగింత, రీసర్వే, రెవెన్యూ సర్వీసులు, వాటర్ టాక్స్ తదితర అంశాలపై రెవెన్యూ డివిజనల్ అధికారులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులతో సమీక్షించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మంజూరు కాబడిన లేదా ప్రతిపాదించిన వివిధ ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ, భూఅప్పగింత ప్రక్రియను త్వరగా పూర్తీ చేసేలా మండలాల వారీగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని అందుకనుగుణంగా పనిచేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారులను ఆదేశించారు. పిజిఆర్ ఎస్‌లో రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీలను నిశితంగా పరిశీలించి సమస్యను అర్థం చేసుకొని అనాలసిస్ చేసి నాణ్యతతో పరిష్కారం చూపాలన్నారు. అర్జీల పరిష్కారానికి సంబంధించి ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేసిన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి సక్రమంగా ఎండార్స్మెంట్ చేశారా లేదా పరిశీలన చేయాలని జిల్లా కలెక్టర్, డివిజనల్ అధికారులను ఆదేశించారు. ప్రతి వారం రెవెన్యూ అంశాలపై వచ్చే అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి సంబంధిత తహసిల్దార్లతో మాట్లాడుతూ నాణ్యతతో అర్జీల పరిష్కారినికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్, డివిజనల్ అధికారులను ఆదేశించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో డివిజనల్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ భూముల ఆక్రమించుకునే వారిపై కఠిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ చట్టాలు, రెవెన్యూ అంశాలపై రెవెన్యూ అధికారులు పూర్తి అవగాహన కలిగి పని చేయాలన్నారు. హౌస్ సైట్ పట్టాల కొరకు వచ్చిన ప్రతి దరఖాస్తును ఆన్ లైన్‌లో అప్ లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్, రెవెన్యూ డివిజనల్ అధికారులను ఆదేశించారు. భూముల రీసర్వే ప్రక్రియ రెవెన్యూశాఖలో అతి ముఖ్యమైన అంశమన్నారు. ఎలాంటి జాప్యం, నిర్లక్ష్యం వహించకుండా రీసర్వే ప్రక్రియ పూర్తయ్యేలా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావివ్వక క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి నివేదికలు తయారు చేసి పంపాలన్నారు. ఈ సమావేశంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఒంగోలు, కనిగిరి ఆర్డిఓలు లక్ష్మిప్రసన్న, వెంకట శివరామిరెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, నియోజక వర్గ ప్రత్యేక అధికారులు వరకుమార్, సత్యనారాయణ, శ్రీధర్, జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారి గౌస్ భాషా, కలెక్టరేట్ పరిపాలనాధికారి శ్రీనివాస్, వివిధ సెక్షన్స్ సుపరింటెండెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాశం పంతులు త్యాగాలు చిరస్మరణీయం

**జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఘన నివాళి**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : స్వాతంత్ర్య సమరయోధుడు, ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి ఆంధ్ర కేసరిగా పేరుగాంచిన స్వర్గీయ టంగుటూరి ప్రకాశం పంతులు వర్ధంతి కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి ఎస్పీ ఏఆర్ దామోదర్, పోలీసు అధికారులు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఎస్పీ మాట్లాడుతూ ప్రకాశం పంతులు 1872 ఆగష్టు 23న ప్రకాశంజిల్లా, నాగులుప్పలపాడు మండలం, వినోద రాయునిపాలెం గ్రామంలో సుబ్బమ్మ, గోపాలకృష్ణయ్య దంపతులకు జన్మించా రన్నారు. చిన్నతనంలో కష్టపడి విద్యాబ్యాసం చేసి లండన్‌లో బారిష్టర్ పాసై ప్రముఖన్యాయవాదిగా సేవలందించారని, గొప్ప దేశభక్తుడు, స్వాతంత్ర్య సమర యోధుడు, మేధావి, ధీరుడు, కార్యదక్షుడని, మద్రాసులో సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో బ్రిటిష్ పోలీసుల తుపాకీ తూటాలకు ఎదురుగా గుండె చూపిన ఆయన సాహసం ఎన్నటికీ మరువలేనిదన్నారు. ప్రకాశం పంతులు తెలుగువారి తెగువకు, నిబద్ధత, ధైర్యం, సమైక్యతకు నిలువెత్తు నిదర్శనమని, అలాంటి మహనీయుని జీవితాన్ని, ధైర్యసాహసాలు, పోరాట పటిమను నేటి, భావితరాలు ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని ఎస్పీ పిలుపు నిచ్చారు. ఈ కార్య క్రమంలో ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, సిసిఎస్ ఇన్స్పెక్టర్ జగదీష్, ఆర్ఐ రమణరెడ్డి, ఏఆర్ ఎస్సైలు ప్రసాద్, పాపి రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలందరూ ఐక్యమత్యంతో మెలగాలి



ముండ్లమూరు మేజర్ న్యూస్ గ్రామాల్లోని ప్రజ లందరూ ఐకమ త్యంతో ఉండే తమ గ్రామాల అభివృద్ధికి కృషి చేసుకో వాలని ఎస్ఐకే కమలాకర్ అన్నారు. మండలంలోని మారేళ్ల గ్రామంలో ప్రజలతో ఎస్సై సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న చిన్న విషయాల వద్ద గొడవలపడి పోలీస్ స్టేషన్ కోర్టులు చుట్టూ తిరగవద్దని సూచించారు. చిన్నచిన్న సమస్యలు ఉంటే పెద్ద మనుషుల సంవత్సరంలో వర్షించు పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. సెంటర్లో రోడ్డుమీద వాహనాలను నిలిపి ట్రాఫిక్కు అంతరాయం కలిగించ వద్దని కోరారు. మద్యం సేవించి వా హనాలు నడపద్దని ఎస్ఐ కోరారు. వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన సందర్భంగా బ్లడ్ డొనేషన్ క్యాంప్





కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు ప్రభుత్వ హాస్పిటల్ బ్లడ్‌బ్యాంక్ నందు బ్లడ్ పాకెట్స్ సంఖ్య తక్కువగా ఉందని తెలుసుకోని, కందుకూరు ఎన్టీఆర్ ఫ్యాన్స్ స్వయం గా ముందుకు వచ్చి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు బ్లడ్ ప్యాకెట్స్ సంఖ్యా పెంచాలి అని ఉద్దేశంతో ప్రభుత్వ ఆసుపత్రి నందు జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అత్తోట మధు బాబు మాట్లాడుతూ కందుకూరు ప్రభుత్వ ఆసుపత్రి నందు పెద్దసంఖ్యలో గైనిక్ ఆపరేషన్‌లు జరుగు తుండగా బ్లడ్ బ్యాంక్ నందు బ్లడ్ ప్యాకెట్స్ సంఖ్య తక్కువగా ఉండటంతో ప్రజలు బ్లడ్ ప్యాకెట్స్ కోసం ఒంగోలు, కావలి బ్లడ్ బ్యాంక్స్ కేంద్రాలకు వెళు తున్నారని తెలుసుకొని ప్రజలకు ఇబ్బంది రాకుండా మా వంతుగా మా అభిమాన నటుడు జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి నందు రక్తదాన శిబిరం ఏర్పాటుచేయడం జరిగిం దని ఈ సందర్భంగా మా వంతుగా ఈరోజు 30 మంది రక్తదానం చేయడం జరిగింది అని తెలియజేశారు. ఈ సందర్భంగా బ్లడ్ బ్యాంక్ డాక్టర్ షాజావుద్దీన్ మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రి నుండి బ్లడ్‌ప్యాకెట్ సంఖ్య పెంచేందుకు ముందుకు వచ్చిన కందుకూరు ఎన్టీఆర్ ఫ్యాన్స్ అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు, ఇదే స్ఫూర్తిని ఇతర అభిమాన సంఘాలకు కొనసాగించి ఆదర్శంగా నిలవాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు తల్లపనేని అనిల్, బెల్లం మనోజ్, నాగరాజు, శ్రీకాంత్, పసుపులేటి నరేష్, సాయి తరుణ్, అవినాష్, అభిమానులతో పాటు ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్, సిబ్బంది రామారావు, శ్రీలత, విజయ, ఆదాము, బ్రహ్మ రూప, బ్రహ్మతేజ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారం ఎపిడబ్ల్యుజెఎఫ్ లక్ష్యం





**ఎపిడబ్ల్యుజెఎఫ్ సమావేశంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగేశ్వరరావు, బ్రహ్మాం**

కనిగిరి, మేజర్‌న్యూస్: జిల్లాలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్(ఎపిడబ్ల్యుజెఎఫ్) నిరంతరం కృషి చేస్తున్నట్లు యూనియన్ జిల్లా అధ్యక్షులు గొట్టిపాటి నాగేశ్వరరావు, ప్రధానకార్యదర్శి యస్.వి.బ్రహ్మాం అన్నారు. మంగళవారం కనిగిరి నియోజకవర్గ ఎపిడబ్ల్యుజెఎఫ్ సమావేశం స్థానిక ఏఎంసీ అతిథి గృహంలో జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇంటి నివేశన స్థలాలు మంజూరు చేయించి ప్రభుత్వం ఇళ్లు నిర్మించేలా, ప్రతిఒక్కరికీ అక్రిడేషన్ కార్డులు మంజూరుకు చేయిస్తామని తెలిపారు. జర్నలిస్టు సోదరులు కుటుంబంలా కలిసికట్టుగా సమన్వ యంతో తమడిమాండ్ల సాధన కోసం ప్రభుత్వం వద్ద ప్రతిపాదనలు పెట్టి సాధించడానికి కృషిచేస్తామని తెలియజేశారు. 23న ఒంగోలులో జరిగే యూనియన్ సమావేశానికి అధిక సంఖ్యలో తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రత్యేక కృషిచేస్తామని జిల్లా నాయకులు అన్నారు. అనంతరం నియో జకవర్గ ఎపిడబ్ల్యుజెఎఫ్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా షేక్ మస్తాన్ బాషా, ప్రధాన కార్యదర్శిగా సిహెచ్.నరసింహారావు (బుజ్జి) ఇతర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజెఎఫ్ భక్తవత్సలం, పి9 కిరణ్ కుమార్, నియోజకవర్గ జర్నలిస్టులు పాల్గొన్నారు.



## రేపల్లె డిఎస్పిని కలసిన తిరువీధుల

బాపట్ల, మేజర్‌న్యూస్: పీతల మాఫియా నుండి యానాదులకు రక్షణ కల్పించాలని రేపల్లె డిఎస్పి మురళీకృష్ణ ను కోరారు యానాది హక్కుల పోరాట సమితి అధ్యక్షులు తెదేపా రాష్ట్ర నాయకులు తిరువీధుల శంకర్ ప్రసాద్. రేపల్లె డిఎస్పి క్యాంపు కార్యాలయంలో డీఎస్పీ మురళీకృష్ణ ను తిరువీధుల శంకర్ ప్రసాద్, కుదరవెల్లి వెంకటేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి సాలువా తో సన్మానించి పీతల మాఫియాతో ఇబ్బందులు పడుతున్న యానాదుల సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. నంబూరి పద్మ, అగ్ని, మచ్చ లంకయ్య,నక్క చంద్ర కళ, లను పీతల మాఫియా వ్యక్తులు బంధించి, వెట్టి చాకిరి చేపిస్తూ, ఇబ్బంది పెట్టిన వారి పైన పోలీస్ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని, వారిపై క్రిమినల్ యాక్ట్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. విజ్ఞప్తికి సానుకూల ంగా స్పందించి చట్ట పరిధిలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విచారణ జరిపి పీతల మాఫియా వ్యక్తులపై కేసు నమోదు చేసి యానాదులకు తగు న్యాయం చేస్తామని రేపల్లె డిఎస్పి హామీ ఇచ్చారని తెలిపారు తిరువీధుల.

## లేబర్ కోడ్లను ఉపసంహరించుకోవాలి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని డిమాండ్ చేస్తూ కార్మిక సంఘాల దేశవ్యాప్త పిలుపులో భాగంగా బాపట్ల పాత బస్టాండ్ సెంటర్ లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు శరత్ మాట్లాడుతూ కార్మికులను కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్ లను తక్షణం ఉపసంహరించుకోవాలని సిఐటియు బాపట్ల నాయ కులు కె.శరత్ డిమాండ్ చేశారు.కార్పొరేట్లకు కార్మికుల శ్రమను దోచి పెట్టేందుకే పాలకులు లేబర్ కోడ్ లను తీసుకువస్తున్నారని అన్నారు.కార్మికు లు ఎన్నో త్యాగాలు చేసి, ప్రాణాలను సైతం బలిదానం చేసి సాధించుకున్న హక్కులను, కార్పొరేట్ల మెప్పుకోసం పాలకులు కాలరా యాలనీ చూస్తే కార్మిక వర్గం చూస్తూ ఊరుకోదని హెచ్చరి ంచారు.జాతీయ ప్రయోజనాలకు వ్యతిరేకమైన ప్రైవేటీకరణ విధానాలను ప్రభుత్వం రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, 8 గంటల పని దినం పెంచే ఆలోచనను ప్రభుత్వం మానుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు బాపట్ల జిల్లా నాయకులు బుచ్చిరాజు, సిఐటియు బాపట్ల టౌన్ అధ్యక్షులు ఓటికుం డల లక్ష్మణరావు, సిఐటియు టౌన్ నాయకులు బ్రహ్మం, వలి, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# విహారంలో విషాదం



- టైరు పేలి కారు బోల్తా
- ఇద్దరు విద్యార్థులు అక్కడికక్కడే మృతి
- చికిత్స పొందుతూ మరో విద్యార్థి మృతి
- అయిదుగురుకి స్వల్పగాయాలు
- సంఘటన స్థలాన్ని పరిశీలించిన డిఎస్పీ మొయిన్







చీరాల, మేజర్‌న్యూస్: వాడరేవు సముద్రతీరంలో స్నేహితులతో సరదాగా వచ్చి సముద్ర స్నానం చేసి తిరిగి వెళుతున్న విహారయాత్ర ప్రయాణం లో విషాదం నెలకొంది. వారు ప్రయాణిస్తున్న కారు ముందు టైరు పగిలిపోవడంతో వాహనం అదుపుతప్పి బోల్తా కొట్టిన ఘటనలు ముగ్గురు విద్యార్థులు మృతి చెందారు. ఈ హృదయ విదారక ఘటన చీరాల మండలం వాడరేవు గ్రామం మెడికల్ కాలేజీ సమీపంలో మంగళవారం జరిగింది. మృతుల స్నేహితుల తెలిపిన వివరాల ప్రకారం.. గుంటూరు ప్రాంతానికి చెందిన రోహిత్ నాయక్ (19), కార్తీక్ (18), నల్లపాడు ఎంబిటిఎస్ కళాశాలలో చదువుతుండగా అజయ్ (21). అయితే వీరందరూ స్నేహితులు కావడంతో అదే ఎంబి టీఎస్ కళాశాలలో చదువుతున్న దేవ దత్త, శామ్యూల్, హెూసన్న, విష్ణ శశాంత్, తనుష్ వెంకట నాగ సాయి,అచ్చుత ప్రనేష్ మరో విద్యార్థి వీరందరూ కలసి వాడరేవు సముద్రం లో సరదాగా సేద తీరేందుకు మంగళవారం మధ్యాహ్నం చేరుకున్నారు. ఈ నేపద్యంలో సముద్ర స్నానం ముగించుకొని తిరిగి గుం టూరు బయలుదేరేందుకు కారులో ప్రయాణం చేస్తున్నారు. అయితే తాము ఇంత దూరం వచ్చాము కదా చేపలు తీసుకొని ఇంటికి వెళదామని భావించి వాడరేవు పెట్రోల్ బంకు వద్ద యూటర్న్ తీసుకొని తీరం వద్దకు వేగంగా కారులో ప్రయాణం చేస్తున్నారు. అయితే మెడికల్ కళాశాల సమీపంలో కారు వెనక చక్రం ఒక్కసారిగా పగిలిపోవడంతో వేగంతో ప్రయాణిస్తున్న వాహనం అదుపుతప్పి బోల్తా కొట్టింది. అసలేం జరుగుతుందో అర్థం కాక విద్యార్థులు తెరుకునే లోపే కారులో ప్రయాణిస్తున్న 9 మందిలో ఇద్దరు విద్యార్థులు కార్తీక్, రోహిత్ నాయక్‌లు అక్కడికక్కడే మృతి చెందారు. వెంటనే గమనించిన స్థానికులు 108కు సమాచారం అందించారు. ఆపాటికే తీవ్రంగా గాయపడిన అజయ్‌ను క్షతగాత్రులను చికిత్స నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. దీంతో అపస్మారక స్థితిలోకి చేరుకున్న అజయ్ చికిత్స పొందుతూ ఏరియా వైద్యశాలలో మృతి చెందాడు.మిగిలిన విద్యార్థులలో ముగ్గురుకు తీవ్ర గాయాలు కాగా మరో ముగ్గురుకు స్వల్ప గాయాలు అయ్యా యి.సమాచారం అందుకున్న డి.ఎస్.పి మోయిన్, ఈపురిపాలెం ఎస్సై చంద్రశేఖర్ సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాద తీరును, మృతదేహాలను పరిశీలించి వివరాలు సేకరిం చారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు.



## తక్కువ ఖర్చుతో సౌర విద్యుత్తు

బాపట్ల టౌన్ మేజర్ న్యూస్: బాపట్ల పురపాలక సంఘ కార్యాలయ కౌన్సిల్ సమావేశ మందిరం లో మంగళవారం సాయంత్రం పట్టణంలోని స్వయం సహాయక మహిళలతో మునిసిపల్ కమిషనర్ జి. రఘునాథ రెడ్డి సమావేశం నిర్వహించారు. సూక్ష్మ చిన్న మధ్య తరహా సంస్థ రుణాలు యొక్క పురోగతి, ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం గురించి ప్రజలకు అవగాహన కల్పించి వారి గృహాలకు విద్యుత్ కు ప్రత్యామ్నాయంగా తక్కువ ఖర్చుతో కేంద్ర ప్రభుత్వం అందించే సోలార్ ప్యానల్ ను అమర్చుకునే విధంగా ప్రజలను చైతన్యవంతులను చేయాలన్నారు.

## హైటెక్ కంప్యూటర్ అధినేత రమేష్ బాబు మృతి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: అబ్బన గూడవల్లి వాస్తవ్యులు భూపతి వీర రాఘవయ్య(లేటు) సీతారా వమ్మల తృతీయ కుమారుడు హైటెక్ కంప్యూటర్స్ అధినేత భూపతి రమేష్ బాబు అకాల మృతి చెం దారు.ఈయన మాటూరు రామారావు ఏవీఎస్ ఆదర్శ విద్యా సమితి జూనియర్ కళాశాల ప్రిన్సి పాల్ గా డైరెక్టర్ గా పనిచేస్తున్నారు.రమేష్ బాబుకు ఇరువురు సోదరులు, భార్య,కుమార్తె ఉన్నారు.ఇటీవల అనారోగ్యంతో వైద్యశాలలో చేరిన రమేష్ బాబు మృతి చెందారు.ఈయన మృతి సందర్భ ంగా గ్రామములోనే కాక మండలములోని ఇతర మండలాలకు చెందిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పలువురు విద్యార్థులు, విద్యార్థినిలు, ఉపాధ్యాయులు,పలు రాజకీయ పార్టీల నాయకులు భట్టిప్రోలులో ని రమేష్ బాబు నివాసానికి విచ్చేసి ఆయన పార్థివ దేహానికి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియపరిచారు. మంగళవారం మధ్యాహ్నం రమేష్ బాబు అంతిమయాత్ర ఘనంగా నిర్వహించారు.

## కరేడు గ్రామంలో స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేయాలి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు గ్రామంలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని 139 బీసీ కులాలజేఏసీ రాష్ట్ర చైర్మన్, మాజీ ఎంపీటీసీ సభ్యులు మిరియం శ్రీనివాసులు ప్రభుత్వ అధికారులకు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల కాలంలో స్పీడ్ బ్రేకర్లు లేని కారణంగా బైక్ యాక్సిడెంట్ వల్ల ప్రమాదకర పరిస్థితుల్లో చెన్నై, గుంటూరు హాస్పిటల్ నందు ప్రమాద స్థితిలో యువకులు ఉన్నారని, అధికారులు సిమెంట్ రోడ్డు నిర్మాణం చేశారే తప్ప స్పీడ్ బ్రేకర్లు వేయకుండా కాలయాపన చేస్తున్నారని తెలిపారు. వెంటనే పంచాయతీ, పంచాయితీ రాజ్ అధికారులు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలను కాపాడవలసిందిగా శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు.

## టంగుటూరికి నివాళులర్పించిన రజని



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: బాపట్ల పట్టణం భీమావారిపాలెం పార్క్ వద్ద టంగుటూరి ప్రకాశం పంతులు వర్ధంతి సందర్భంగా బండ్రెడ్డి రజని అయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు యొక్క గొప్పతనం, ఉదారత స్వభావం గురించి ఆ ప్రాంత విద్యార్థులకు, తోటి మహిళలకు తెలిపారు.

# డిపో గ్యారేజీని సందర్శించిన ప్రజా రవాణా అధికారి సత్యనారాయణ






ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా ఏపీఎస్ఆర్టీసీ ప్రజా రవాణా అధికారి వి.సత్యనారాయణ ఒంగోలు డిపో గ్యారేజీ సందర్శించి మరమ్మతులు చేయుచున్న వాహ నాలను గ్యారేజీని సందర్శించారు. మెరుగైన ఆర్టీసీ బస్సులను ప్రయా ణికుల అందించుటలో భాగంగా మెయింటైన్ చేసిన వాహనాన్ని డిపో మేనేజర్, కార్మికులతో కలిసి రోడ్ టెస్ట్ చేసి బస్సు కండిషన్‌ను స్వయ ంగా పరిశీలించారు. మెరుగైన, బ్రేక్ డౌన్ ఫ్రీ, శుభ్రత, నాణ్యమైన బస్సులను ప్రయాణికులు అందించవలసి నదిగా గ్యారేజ్ సిబ్బందికి తెలియచేశారు.

## సర్పంచులకు అధికారాలుపై కేంద్రం నిర్ణయం హర్షణీయం: వీరభద్రాచారి



ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్రప్రభుత్వం మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం బిల్లుల చెల్లింపులు విషయంలో సర్పంచులకే అధికారాన్ని కల్పిస్తూ ఇచ్చిన ఆదేశాలు,తీసుకున్న నిర్ణయం హర్షనీయమని సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జి.వీర భద్రాచారి హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పనుల విషయంలో నేరుగా ఎంపిడిఓల ద్వారా వెండర్స్‌కు బిల్లులు చెల్లించే విధానం ఈ ఆదేశాలుతో రద్దవుతాయని, వెంటనే అమలుకు చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్య మంత్రి,పంచాయితీరాజ్ మంత్రి పవన్ కళ్యాణ్‌ను సర్పంచుల తరపున విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో పల్లె పండుగ పేరుతో నిర్వహించిన పనులకు బిల్లులు తక్షణమే చెల్లింపు చేయాలన్నారు. పంచాయితీలలో నేడు అనధికారికంగా అన్నిరకాల బిల్లుల చెల్లింపులు నిలిపివేత ఎత్తివేయాలని వీర భద్రాచారి ప్రభుత్వాన్ని కోరారు.

## సిపిఐ దర్శి నియోజకవర్గ కార్యదర్శిగా ఎం.రమేష్ బాబు ఎన్నిక



దర్శి, మేజర్‌న్యూస్: భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ దర్శి నియోజకవర్గ కార్యదర్శిగా మరోసారి మాడపాకుల రమేష్ బాబు ఎన్నికయ్యారని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ ప్రకటించారు. సోమవారం దర్శిలో జరిగిన సిపిఐ నియోజకవర్గ 6వ మహా సభ జరిగింది. ఈ మహాసభలో 25 మంది కౌన్సిల్ సభ్యులు 11మంది కార్యవర్గ సభ్యులతో కూడిన నియోజకవర్గ సమితి ఏర్పడిందని ప్రధాన కార్యదర్శిగా రమేష్ బాబు మరోసారి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగిందని వివరించారు. నియోజకవర్గ సహాయ కార్యదర్శులుగా ఆర్.కరుణానిధి, కోరేటి బాలయ్యలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కే.హనుమంతరావు, జూపల్లి కోటేశ్వరరావు, గురుమూర్తి, సుంకర అంజిరెడ్డి, ఎస్.రామాంజి యాదవ్, అరుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల పెండింగ్ బిల్లులు చెల్లించాలి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలని రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు వెంకటేశ్వర్లు డిమాండ్లను చేశారు. మంగళవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలోహనుమంతుడుపాడు మండలం నందనవనం, పాపిరెడ్డిపల్లి, మంగంపల్లి గ్రామాల్లోఉపాధి కూలీలు గ్రామీణ హర్తాల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గత 7 వారాల నుంచి ఉపాధి బిల్లులు చెల్లించలేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి మెట్లు నాగూరు, నాసర్ వలి, రంజాన్, బి.సుబ్బరాయుడు, కోటయ్య, శివ, లక్ష్మీనారాయణ, కొట్టూరు సుబ్బరాయుడు, ఆకుపాటి వెంకట్రావు, కావేటి రాధారెడ్డి, నారాయణరెడ్డి, గిద్దా వెంకటేశ్వర్లు, రాములు పాల్గొన్నారు.

## శాఖా గ్రంధాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం




మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్థానిక శాఖా గ్రంథాలయంలో మంగళవారం వేసవి విజ్ఞాన తరగతులు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో విద్యార్థులచే కథలు చెప్పించుట, పుస్తకములు చదివించుట, చదరంగం నేర్పించుట జరిగినది. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉప సంచాలకులు డాక్టర్ వీరారెడ్డి, ఉపాధ్యాయలు యం.వి.సుబ్బారావు పాల్గొనుట జరిగింది. ఈ వేసవి సెలవలలో ప్రతిరోజు గ్రంథాలయంను ఉపయోగించుకోవాలని గ్రంథపాలకులు జి.వి.శివారెడ్డి తెలియచేశారు.



## ఖాజా అర్షఫ్ ఖత్నా ముబారక్‌లో ఇంచార్జి దద్దాల

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సీతారాంపురం (తురకపల్లి) పంచాయతీలో షేక్ సందాని – షర్మిల కుమారుడు ఖాజా అర్షఫ్ ఖత్నా ముబారక్ కార్యక్రమంలో వైయస్ఆర్ సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని ఖాజా అర్షఫ్‌ని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గాయం బలరామిరెడ్డి, యక్కంటి శ్రీనివాసులు రెడ్డి ,సర్పంచ్ రవీంద్రారెడ్డి, వైస్ సర్పంచ్ ఖాదర్ బాషా, కందుల రమణారెడ్డి, కల్వకురి చంద్ర, కందుల యోగి రెడ్డి, ఉమామహేశ్వరరావు, దేవిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, చిట్యాల నాగార్జునరెడ్డి, ఏరువా వెంకటరెడ్డి, గొబ్బిళ్ళ శ్రీను, సాల్మన్ రాజు, శ్యామల సాంబిరెడ్డి, గాలం రామకృష్ణ, కేతిబోయిన వెంకట కాశయ్య,షేక్ రహీం బాషా, దేవిరెడ్డి వెంకటస్వామి రెడ్డి, మన పార్టీ మోహన్ రెడ్డి, కోటపాటి రవీంద్రారెడ్డి, రాయ తిరుపతిరెడ్డి, పెరుగు ముసలయ్య పాల్గొన్నారు.

## వాహనాన్ని తప్పించబోయి గృహంలోకి దూసుకెళ్లిన లారీ

### లారీ డ్రైవర్ అక్కడికక్కడే మృతి



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: వినుకొండ నుండి వస్తున్న లారీ నేలపి అంబేద్కర్ కాలనీ వద్దకు రాగా ఎదురుగా వస్తున్న లారీని తప్పించబోయి రహదారి పక్కనే గల ఎవరు నివసించని గృహంలోకి లారీ దూసుకెళ్లింది డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు విషయం తెలిసిన వెంటనే త్రిపురాంతకం పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు అక్కడ పరిశీలించిన తీరును వివరాలు తెలుసుకోగా లారీని నడిపిన వ్యక్తి కొత్తముడివేముల గ్రామానికి చెందిన ఆవుల వెంకటనారాయణ 30. మృతి చెందాడు మృతి చెందిన వెంకట్ నారాయణ వివరాలను తెలుసుకొని కేసు నమోదు చేసి దర్యాప్ చేస్తున్నట్లు ఏఎస్ఐ సంజయ్ తెలిపారు.

## డియస్సీ టెట్ ప్రత్యేకం జాగ్రఫీ



### మా ఊరు - మా చెరువు

**1. పిచోలా సరస్సును నిర్మించినది**
1. బంజారాలు మహారాజా ఉదయ్‌సింగ్
2. బంజారాలు, మహారాజా రంజిత్ సింగ్
3. పటేలియాలు, మహారాజా రంజిత్ సింగ్
4. పటేలియాలు, మహారాజా ఉదయ్‌సింగ్

**2. ఉదయసముద్రం అని ఏ చెరువును పిలుస్తారు?**
1. రామప్ప చెరువు 2. పానగల్లు చెరువు
3. ఉదయ్‌పూర్ చెరువు 4. హుస్సేన్ సాగర్

**3. క్రింది వానిలో సరియైన అంశాలను గుర్తించండి?**
ఎ.ఉదయపూర్ నగరాన్ని సరస్సుల నగరం అంటారు.
బి.ఉదయ్‌పూర్ రాజభవనాలన్నీ సరస్సుల ఒడ్డున నిర్మించారు.
సి. ఉదయ్‌పూర్‌లో ప్రముఖ సరస్సు 'పిచోలా'
డి. ఉదయ్‌పూర్ సరస్సు రాజస్థాన్‌లో ఉన్నది.
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి మరియు డి

**4. హుస్సేన్‌సాగర్ పై ట్యాంక్‌బండ్ నిర్మించిన సంవత్సరం?**
1. 1936 2. 1948 3. 1946 4. 1943

**5. రాష్ట్రవ్యాప్తంగా ఎండిపోయిన చెరువుల పూడిక తీసి నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచే ప్రయత్నం ఏ పేరుతో చేస్తున్నది?**
1. మిషన్ కాకతీయ 2. మిషన్ భగీరధ
3. మిషన్ హరిత 4. మిషన్ ఇంద్రధనుస్సు

**6. హుస్సేన్ సాగర్ గురించి సరైన అంశాలను గుర్తించండి?**
ఎ. దీనిని 1562లో హజ్రత్ హుస్సేన్ షావలి నిర్మించాడు.
బి. దీనినే ట్యాంక్ బండ్ అంటారు.
సి.ఈ చెరువు గుర్రపు డెక్కల ఆకుతో నిండిపోయింది.
డి. హైదరాబాదు, సికిందరాబాదు నగరాలను కలుపుతూ ఉన్న దాని కట్టను 1946లో పెద్ద రోడ్డుగా మార్చారు.
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు ౨ 4. ఎ,బి,సి మరియు డి

**7. పిచోలా సరస్సు ఈ నగరంలో ముఖ్యమైన సరస్సు**
1. జోద్‌పూర్ 2. ఉదయ్‌పూర్
3. జైపూర్ 4. భరత్‌పూర్

**8. క్రింది వాటిని జతపరుచుము**
1. రామప్ప చెరువు ఎ. గండిపేట చెరువు
2. పానగల్లు చెరువు బి. ట్యాంక్ బండ్
3. హుస్సేన్ సాగర్ సి. ఉదయ సముద్రం
4. ఉస్మాన్ సాగర్ డి. మానవ నిర్మితమైనది.
1. 1-ఎ,2-బి,3-సి,4-డి
2. 1-సి,2-డి,3-ఎ,4-బి
3. 1-డి,2-సి,3-బి,4-ఎ
4. 1-బి,2-డి,3-సి,4-ఎ

**9. క్రింది వానిలో సరికాని అంశాన్ని గుర్తించండి.**
1. పానగల్లు చెరువు నల్గొండ జిల్లాలో ఉంది.
2. ఉస్మాన్ సాగర్ మూసీనది ఉపనదిపైన ఉన్నది.
3. రామప్ప చెరువు 13వ శతాబ్దంలో నిర్మించారు.
4. హుస్సేన్ సాగర్‌నే గండిపేట చెరువు అని అంటారు.

**10.కాకతకీయులు, నిజాం రాజులు ఎలాంటి చెరువులు నిర్మించారు?**
1. గొలుసుకట్టు చెరువులు
2. ఆయువుకట్టు చెరువులు
3. తూముకట్టు చెరువులు 4. మత్తడి చెరువులు

**11. చెక్ డ్యామ్‌లు**
1. వాటర్ షెడ్ పథకంలో భాగం కాదు
2. భూగర్భజలం పెంచుట కొరకు ఉద్దేశించబడినవి.
3. భారీ నీటి పారుదలకు ఉద్దేశించబడినవి
4. బహుళార్ధ సాధక పథకాలు

**12. తెలంగాణ అంతటా గొలుసుకట్టు చెరువులు నిర్మించిన వారు ఎవరు?**
1. రెడ్డిరాజు 2. వెలమ రాజులు
3. నిజాం రాజులు 4. చాళుక్యులు

**13. రామప్ప చెరువు గురించి సరికాని వాక్యాన్ని గుర్తించండి.**
1. రామప్ప చెరువు జయశంకర్ జిల్లాలో కలదు.
2. రామప్ప చెరువు విస్తీర్ణం 24 చ.కి.మీ.
3. రామప్ప చెరువు మానవ నిర్మిత చెరువు
4. రామప్ప చెరువును 12వ శతాబ్దంలో నిర్మించారు.

**14. హుస్సేన్ సాగర్‌ను కుతుబ్‌షాహి పాలకులు ఏ సంవత్సరంలో నిర్మించారు?**
1. 1560 2. 1561
3. 1562 4. 1572

**15.పానగల్లు చెరువు గురించి సరికాని వాక్యాన్ని గుర్తించండి.**
1. పానగల్లు చెరువు నల్గొండ జిల్లాలో కలదు.
2. పానగల్లు చెరువు మరొక పేరు ఉదయ నక్షత్రం
3. పానగల్లు చెరువును నిర్మించిన వారు కాకతీయ ప్రతాపరుద్రుడు
4. పానగల్లు చెరువుకు సమీపంలో ఛాయ సోమేశ్వరాలయం కలదు.

**జవాబులు :**
1)1, 2)2, 3)4, 4)3, 5)1, 6)4, 7)2, 8)3, 9)4, 10)1, 11)2, 12)3, 13)4, 14)3, 15)2



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ